# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

బుధవారం - 11 - జూన్ - 2025 : పేజీలు 12


### దివ్యాంగులతో రాష్ట్రస్థాయి యోగా

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 10 మనంన్యూస్ :** దివ్యాంగులతోనిర్వహించనున్నరాష్ట్రస్థాయి యోగా కార్యక్ర మాన్నిఈనెల 14వ తేదీన పకడ్బందీగా నిర వ్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

మిగతా 2లో

### దళిత బాలిక అత్యాచార కేసులో మరో ఏడుగురు అరెస్ట్



మిగతా 2లో

**పుట్టపర్తి జూన్ 10 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లెలో దళిత మైనర్ బాలిక అత్యాచార కేసులో మరో ఏడుగురిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ వి.రత్న మీడియా సమావేశంలో

# తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులు గల్లంతు




✦ అర్బన్, రూరల్ కార్యాలయల సిబ్బందిల్లో గందరగోళం ✦ విలువైన భూములకు చెందిన రికార్డులు తారుమారు
✦ ఉన్నతాధికారులకు తప్పుడు నివేదికలు ✦ సమాచారం కోసం కాళ్ల అరిగేలా తిరుగుతున్న రైతులు

**అనంతపురం సిటీ ప్రతినిధి, జూన్ 10, మనంన్యూస్ :**
తమ భూముల సమాచారం కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు కాళ్ల అరిగేలా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.తహశీల్దార్ రూరల్, అర్బన్ కార్యాలయంలో ప్రధానంగా రికార్డు గదుల నిర్వహణ చాలా అధ్వాన్నంగా సాగింది. కొన్ని నెలలుగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసినా అవి నామమాత్రంగానే పని చేస్తున్నాయి. సిసి కెమెరాలు పెట్టక ముందే కొన్ని రికార్డులు గల్లంతు అయ్యాయనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో అయితే బయటి వ్యక్తులు రికార్డు గదుల్లో తరుచూ కనిపిస్తుండేవారు. డబ్బులిచ్చిన వారికి కావాల్సిన సమాచారం ఇస్తారన్న ప్రచారం కూడా సాగింది.ఈ మధ్యకాలంలో సుమారు 100 రికార్డులుపైన మాయ మయ్యాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అనంతపురంలో పని చేసిన కొందరు

మిగతా 2లో

*అనంతపురం రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో ఉన్నతాధికారుల ఆదేశాలను అక్కడి సిబ్బంది బేఖాతరు చేస్తున్నారు. ఏదైన సమస్యపై ఆర్డీవో వద్దకు రైతులు రావడం, ఆయున తహశీల్దార్ సిబ్బందికి ఈ సమస్యను పరిష్కరించమని చెప్పడం పరిపాటిగా మారింది. పైస్థాయి అధికారి చెప్పిన తర్వాత తహశీల్దార్ కార్యాలయు సిబ్బంది సీరియస్‌గా పట్టించుకుని ఆ సమస్యను పరిష్కరించాలి. కానీ ఆయున ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో చేసిన ఫిర్యాదులు కూడా అలాగే ఉంటున్నాయి. దీంతో సమస్యలు కుప్పలుతెప్పలుగా పేరుకుపోతున్నాయి. ఈ ఎనిమిది నెలల కాలంలో విలువైన భూములకు చెందిన దాదాపు 100కు పైగా రికార్డులు గల్లంతయ్యాయి. అవి ఎక్కడ ఉన్నాయి..? ఎలా మాయమయ్యాయి..? అన్నది మిస్టరీగా మారింది. అక్కడి అధికారులు మాత్రం ఉన్నతాధికారులకు తప్పుడు నివేదికలు పంపిస్తూ కాలయాపన చేస్తూ వస్తున్నారు. విలువైన భూముల రికార్డులు తారుమారు అయినా పైస్థాయి అధికారులు మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది.*

## రైతుల పక్షపాతి చంద్రబాబు నాయుడు

○ సబ్సిడీతో రైతులకు నాణ్యమైన విత్తనకాయలు పంపిణీ
○ జూన్ 21 రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ డబ్బులు జమ
○ ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం
○ పెడపల్లిలో విత్తన వేరుశనగ కాయల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవిత ,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**పుట్టపర్తి జూన్ 10 మనంన్యూస్ :** రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతిగా పనిచేస్తున్నారని రాష్ట్ర బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత పేర్కొన్నారు. పుట్టపర్తి మండలంలోని పెడపల్లి గ్రామంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విత్తన వేరుశనగ పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో కలిసి మంత్రి సవితమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తన వేరుశనగ కాయలను ప్రభుత్వ సబ్సిడీతో రైతులకు అందిస్తోందని,ఇది రైతు మేలు కోరే మంచి ప్రభుత్వమని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జూన్ 21 నుంచి అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2లో

## చిన్నపిల్లలు, మహిళలు బలహీనులపై అత్యాచారాలు.. దాడులకు పాల్పడితే సహించేది లేదు.. కఠిన చర్యలు చేపడతాం

➲ రేంజ్ డీఐజీ డా. శెముషి



**అనంతపురం క్రైమ్ జూన్ 10 మనంన్యూస్ :**
ఇటీవలి రోజులలో అనంతపురం రేంజ్ పరిధిలో మహిళలపై, చిన్నారులపై అత్యాచారాలుదాడుల ఘటనలు పెరిగిపోతున్నాయనిడీఐజీ డా. శెముషి, ఐపిఎస్ తీవ్రంగా పరిగణించారు.ఇలాంటి పాశవిక ఘటనల్లో పాల్గొనేవారికిప్రభుత్వపథకాలు లేదా రాయితీలు ఇవ్వకుండా చూడాలని ప్రభుత్వం వద్దకు ప్రత్యేక సిఫారసు చేస్తామన్నారు. అత్యాచారం దాడులు చేసే వ్యక్తులపై రౌడీషీట్లు తెరిచి, వారిని జిల్లా నుంచి స్థిరంగా వెలివేసేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇలాంటి నేరాల్లో పాల్గొనే వారిపై క్రిమినల్ కేసులు మాత్రమేకాకుండా,అవసరమైతే

మిగతా 2లో

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా ప్రయాణం

▪ తాడిమర్రిలో బి.పి.హెచ్.యు.భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం జూన్ 10 మనం న్యూస్ :** రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దడమే తన లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ అన్నారు.ధర్మవరం నియోజక వర్గం పరిధిలోని తాడిమర్రి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన బి. పి.హెచ్.యు భవనాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అక్కడి వైద్య సౌకర్యాలు, మందుల లభ్యత, సిబ్బంది హాజరు తదితర అంశాలను సమీక్షించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై వారి అభిప్రాయాలు తీసుకున్నారు.15వ ఆర్థిక సంఘం పీఎం-అభిమ్ నిధులతో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ కొత్త భవనాన్ని ప్రారంభించారు. ఈ భవనం రోగ నిర్ధారణ, అత్యవసర వైద్య సేవలందించడంలో కీలకంగా పనిచేయనుంద న్నారు.. ఈ సందర్భంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజారోగ్య పరిరక్షణ కోసం గత ఏడాదిగా తీసుకుంటున్న సంస్కరణలపై మెచ్చి కేంద్ర ప్రభుత్వం రూ.100 కోట్ల ప్రోత్సాహక నిధులు మంజూరు చేసిందన్నారు. ఇది కూటమి ప్రభుత్వ పనితీరుకు ప్రతీకగా నిలుస్తోందన్నారు.అలాగే రాష్ట్రంలో సుమారు 3,300 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్మాణాలు కొనసాగుతుండగా,

మిగతా 2లో



## తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులు గల్లంతు

తహశీల్దార్ఇళ్లల్లోనేరికార్డులను భద్రపరుచుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. అలాగే గతంలో ఆర్డీవో, తహశీల్దార్ కార్యాలయాల్లో పని చేసిన ఇద్దరు డిప్యూటీ తహశీల్దార్లు చేసిన కొన్ని పొరపాట్లను కప్పిపుచ్చేందుకు ప్రస్తుతం కొందరు అధికారులు రికార్డులను మాయం చేశారన్న విమర్శలు బలంగా ఉన్నాయి. బయటి వ్యక్తులు రికార్డుల గదులలో తిష్టవేసి చేయి తడిపిన వారికి కావాల్సిన రికార్డులను ఇస్తూ పోతూ వచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో పని చేసిన తహశీల్దార్ ఇచ్చిన ఇళ్ల పట్టాలను ప్రస్తుతం తహశీల్దార్ రద్దు చేసి, ఆ రికార్డులను తారుమారు చేసినట్టు ఆరోపణలు వినవస్తున్నాయి. దీనిపై వచ్చే కథనంలో ఆధారాలతో సహా చూద్దాం.

స్పందనలోకనిపించనిప్రతిస్పందన : గ్రీవెన్స్‌డేలో ఇచ్చిన అర్జిలకు ప్రతి స్పందన కరువైంది. ఏ సమస్యపై ఎన్ని అర్జిలు వచ్చాయి..? అవి పరిష్కారమ య్యాయా..? ఏ దశలో ఆ సమస్య ఉంది..? వంటి వివరాలను రికార్డులో నమోదు చేయడం లేదు. వచ్చిన అర్జిలన్నీ చెత్తబుట్టల్లోకి వేస్తున్నారు. ఆన్‌లైన్ చేయకపోవడంతో తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బంది ఆడినదే ఆట... పాడినదేపాటలామారింది.సమాచారహక్కుచట్టంకింద వస్తున్న అర్జిలకు కూడా సరైనఆదరణలేదు.ఇప్పటికైనాఉన్నతాధికారులుస్పందించితహశీల్దార్ కార్యాల యంలో జరుగుతున్న వ్యవహారాలను చక్కదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

## చిన్నపిల్లలు, మహిళలు బలహీనులపై అత్యాచారాలు, దాడులకు పాల్పడితే సహించేది లేదు.. కఠిన చర్యలు చెపడతాం

కౌన్సిలింగ్, కఠిన చర్యలు అమలు చేయడాన్ని కూడా ఉపేక్షించ మన్నారు.కొంతమంది రౌడీషీటర్లు అమాయకులను బెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. వారు ఎంత పెద్దవారైనా, ప్రభావవంతులైన వారైనా చట్టపరమైన చర్యలు తప్పక అమలు చేస్తామని స్పష్టం చేశారు.

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా ప్రయాణం

వివిధ ఆసుపత్రులకు 3,000కుపైగా డయోగ్నోస్టిక్ పరికరాలు అందించామని వెల్లడించారు. ప్రభుత్వ వైద్యశాలల్లో అవినీతి రహిత పాలన కొనసాగించడమే కాక, ఖాళీలను భర్తీ చేయడం ద్వారా వైద్యసేవల లభ్యతను మెరుగు పరుస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సహకారం,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కలిసికట్టుగా 'ఆరోగ్య ఆంధ్రప్రదేశ్' దిశగా చిత్తశుద్ధితో ప్రయాణం సాగుతోందని మంత్రి పేర్కొన్నారు.





# రైతుల పక్షపాతి చంద్రబాబు నాయుడు





మొదటి విడత కింద 7000 కేంద్రం ఇచ్చే 2000 కలిపి మొత్తం రూ .9000 డబ్బులు జమ చేస్తోందని, ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, రాష్ట్రంలో పోలవరం రాజధాని నిర్మాణంతోపాటు ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని,రైతుల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని,రైతులకు అధిక దిగుబడులు వచ్చే విధంగా నాణ్యమైన విత్తనాలు, సాంకేతిక మద్దతు ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న వేరుశనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని,. అలాగే రైతులు సమయానికి సాగు పనులు ప్రారంభించాల్సిన అవసరం ఉందని,వ్యవసాయ అధికారులు రైతులకు పంట సాగు విషయంలో అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని, గ్రామాల్లో రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాన్ని రైతు సంక్షేమ ప్రభుత్వంగా అభివర్ణిం చారు. గత వైసిపి పాలనలో రైతు సంక్షేమాన్ని జగన్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే ఎస్సీ , ఎస్టీ రైతులకు 90 శాతం రాయితీ తో డ్రిప్పు ,స్ప్రింకర్లు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. 2014 నుంచి 19 వరకు అప్పటి టిడిపి ప్రభుత్వం హయాంలో సుమారు 1400 కోట్లు రైతుల వ్యవసాయ పరికరాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో రైతాంగం సమస్యలపై తక్షణం స్పందించి అన్ని విధాలుగా ఈ ప్రభుత్వం వారిని ఆదుకుంటుందని తెలిపారు. వ్యవసాయంలో కూడా డ్రోన్ టెక్నాలజీతో రైతులకు ఖర్చు తగ్గించి ఆదాయాన్ని చేకూర్చే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఓటమి ప్రభుత్వం రైతుల ముందుకు తీసుకొ చ్చిందని తెలిపారు ప్రతి ఒక్కరూ నూతన టెక్నాలజీని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు అని,జిల్లాలో 14 వేల ఎకరాల్లో పంటలు చేసుకున్న రైతులు వ్యవసాయ పరికరాలు డ్రిప్ ఇరిగేషన్ కోసం దరఖాస్తు చేసుకుంటే అందులో సుమారు 12 ఎకరాలల్లో డ్రిప్పు ,స్పింకర్లు ను ప్రభుత్వం అందించిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇది మంచి ప్రభుత్వమని రైతు సంక్షేమ ప్రభుత్వం అని అభివర్ణించారు. రైతులు ఈ ప్రభుత్వాన్ని ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుని ప్రభుత్వం అందించే వ్యవసాయ రాయితీ పథకాలను సద్వినియం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. అనంతరం రైతులకు విత్తన వేరుశనక్కాయల బస్తాలను మంత్రి సవితతో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. గోదాము లో నిల్వ ఉంచిన విత్తన వేరుశనగ కాయల బస్తాల్లో ఉన్న కాయల నాణ్యతను పరిశీలించారు. ఇతన కాయలు నాణ్యంగా ఉంటేనే రైతులకు అందించాలని లేదంటే వాటిని వెనక్కి తిప్పి పంపాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా సంయుక్త సంచాలకులు సుబ్బారాయుడు, ఆర్డీవో సువర్ణ, టిడిపి సీనియర్ నాయకులు సామకోటి ఆదినారాయణ, పుట్టపర్తి మండల కన్వీనర్ విజయ్ కుమార్, మాజీ జెడ్పిటిసి శ్రీరాం నాయక్ మండల మాజీ వైస్ ప్రెసిడెంట్ బొమ్మయ్య, రాష్ట్ర డైరెక్టర్లు కేశవయ్య ,సోమశేఖర్ , స్థానిక ప్రజాప్రతినిధులు,టీడీపీ నాయకులు , కార్యకర్తలు,రైతులు వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగులతో రాష్ట్రస్థాయి యోగా

మొదటిపేజీ తరువాయి...

ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈనెల 14వ తేదీన దివ్యాంగులతో నిర్వ హించనున్న రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్రలో భాగంగా ఈనెల 14వ తేదీన నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు దివ్యాంగులతో రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమాన్ని ప్రోటోకాల్ ప్రకారం నిర్వహిం చాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి జాయింట్ కలెక్టర్ ఓవరాల్ నోడల్ అధికారిగా ఉంటారన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి ఇన్చార్జిగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంపై దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను, పిడబ్ల్యూడి పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, డయాస్, సీటింగ్ ఏర్పాటు, తాగునీటి సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమం కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, పార్కింగ్ మేనేజ్మెంట్ చూడాలన్నారు. అవసరమైన సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, మొబైల్ టాయిలెట్స్ పెట్టాలని, స్నాక్స్ ఇచ్చేందుకు కౌంటర్స్ పెట్టాలని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, కార్యక్రమం అనంతరం శానిటేషన్ ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి దివ్యాంగులు ఒక వ్యక్తితో రావాలని, సంబంధిత ఆర్గనైజర్ హెడ్, సిబ్బంది కూడా కార్యక్రమానికి రావాలని, ఇబ్బందులు లేకుండా చూసుకోవాల న్నారు. ఈ కార్యక్రమానికి సంబం ధించి 13వ తేదీ ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో రిహార్సల్స్ చేయాలన్నారు. వికలాంగుల అసోసి యేషన్లను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాల న్నారు. పెద్ద ఎత్తున దివ్యాంగులు పాల్గొనేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం కోసం అవసరమైన టీషర్ట్స్ సిద్ధం చేయాలన్నారు. అందరు జిల్లా అధికారులు తమ కార్యాలయ సిబ్బందితో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. పెరేడ్ గ్రౌండ్ వద్ద ఫైర్ సేఫ్టీ సిద్ధంగా ఉంచాలని, మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్ర మం అయ్యాక స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సన్మానించాల న్నారు. జిల్లా అధికారులు ప్రభుత్వ కార్యక్రమంలో ఎక్కడ ప్లాస్టిక్ బాటిల్స్ వాడరాదని, బొకేలను, శాలువాలు ఇస్తున్నారని,ఎవరువాటిని ఇవ్వకూడదని, మొక్కలు ఇవ్వాలని, పేపర్ క్రాఫ్ట్, పళ్లు ఇవ్వాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కూడా పాల్గొనాల ని, ప్రజలు కూడా ఎవరైనా స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొన వచ్చన్నారు. దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆదేశిం చారు. ఈకార్యక్రమంలోపాల్గొనేఅధికారులు అంతా ఐడి కార్డులు ఖచ్చితంగా వేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ కూడా అందించడంజరుగుతుందన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్‌శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల,వికలాంగులసంక్షేమ శాఖ ఏడి వినోద్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిటిసి వీర్రాజు, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డ్వామా పిడి సలీం బాషా, డిపిఓ నాగరాజు నాయుడు, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

# దళిత బాలిక అత్యాచార కేసులో మరో ఏడుగురు అరెస్ట్

వెల్లడించారు. మంగళవారం ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, సిఐ రెడ్డప్ప లతో కలసి సమావేశంలో మాట్లాడుతూ 15 ఏళ్ల బాలికపై సంయుక్తంగా శారీరక దాడులు చేసి అత్యాచారం చేసిన కేసులో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ కఠిన చర్యలు తీసుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నారని, బాధితురాలు ఫిర్యాదు ఆధారంగా పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి ఇదివరకే కొంతమందిని ముద్దాయిలని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. మళ్లీ ఏడుగురిని అరెస్టు చేశారని,మిగిలిన వారిని తొందరలో అరెస్ట్ చేస్తామని తెలిపారు. అరెస్టు కాబడిన నిందితులు రామగిరి మండలం ఏడు గుర్రాలపల్లికి చెందిన బి.నాగరాజు కుమార్ బూడిద రాజేష్ (34),టి.ముత్యాలప్ప కుమా రుడు తూము హేమంత్ (26), సి బి నారాయణ కుమారుడు చిన్న బాసి కార్తీక్ (18),బి. సల్లప్ప కుమారుడు బాసి సోనప్ప (46), బుడిద నాగరాజు కుమా రుడు బుడిద రాజేంద్ర (29), కనగానపల్లి మండలం తల్లిమడుగు గ్రామం ముత్యాలప్ప కుమారుడు అంకె ముక్తానంద(23),లను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. వీరుతోపాటు ఈ కేసులో ఒక మైనర్ ఉన్నాడని, జువైనల్ హోమ్ కు తరలిస్తామన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఏ కేసు విషయంలోనైనా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారని, పార్టీలకు ఆపాదించరాదని జిల్లా ఎస్పీ తెలిపారు. మిగిలిన నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపడుతున్నాయని, త్వరలోనే మిగిలిన అరెస్టులు జరుగుతాయని జిల్లా ఎస్పీవి.రత్న తెలిపారు. సత్యసాయి జిల్లా వ్యాప్తంగా నేరాల శాతం తగ్గుదల నమోదు అవుతుందని, ఏ నేరం జరిగిన దానిని రాజకీయ కోణంలో చూడరా దని కొన్ని పత్రికలు వాటిని రాజకీయాలకు అంటగట్టి ప్రచురిస్తున్నారని, వాటి వలన సమాజంలో బాధ్యత కోల్పోయిన వారమవుతామని తెలిపారు. మీడియా ప్రతినిధులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, పోలీసులు చేస్తున్న మంచి చెడులను పరిశీలించి, పక్షపాతంగా వ్యవహరించాలని తెలిపారు.

# జూనియర్ కళాశాల సమయాన్ని పాత విధానంలోనే కొనసాగించాలి

- గ్రామీణ ప్రాంతాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ కళాశాల సమయాన్ని మార్పు చేయాలి
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్ఐఓ కార్యాలయంలో సూపర్డెంట్ సురేఖకి వినతిపత్రం అందజేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

**అనంతపురం జూన్ 10 మనంన్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమయాన్ని పెంచడానికి వ్యతిరేకిస్తూ ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా ఆర్ఐవో కార్యాలయం నందు సూపర్డెంట్ సురేఖకి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కళాశాలలు నిర్వహించేవారు. కానీ నూతనంగా అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాలని కొత్త నిబంధన తీసుకో రావడానికి ఖండించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు చాలావరకు గ్రామీణ ప్రాంత విద్యార్థుల కళాశా




లకు వస్తుంటారు, వారు కళాశాల ముగిసిన తరువాత నాలుగు గంటలకు ప్రారంభమైతే వారు ఇళ్లకు చేరుకునే సమయానికి ఆరు ఏడు గంటలు కావస్తుంది, మరి నూతన ప్రభుత్వం 5 గంటల వరకు కళాశాల నిర్వహించడం వల్ల వారు ఇంటికి వెళ్లడానికి చాలా లేట్ అవుతుంది, కనుక విద్యార్థుల పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని సమయాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు.. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు రక్షణ లేకుండా విద్యార్థులకు రక్షణ లేకుండా కొంతమంది అగాంతకులు పిచ్చులవిడిగా అమ్మాయిలపైన అత్యాచారాలు, రేపలు, మానభంగాలు, చేస్తూ ఉన్నారు, పల్లె ప్రాంతాల విద్యార్థులు సాయంత్రం పూట ఆటోలలో వెళ్లడం బస్సులలో వెళ్లడం చాలా లేట్ అవుతుండడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటారు. కావున రాష్ట్ర ప్రభుత్వం దీనిపైన మరొకసారి పునరాలోచించి ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమయాన్ని పాత పద్ధతిలోనే ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాల నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా కోశాధికారి ఆంజనేయులు, నగర అధ్యక్షులు మంజునాథ్, సహాయ కార్యదర్శి సమీర్, నాయకులు తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ప్రభుత్వ రాయితీ విత్తన వేరుశెనగ పంపిణీ

– పాల్గొన్న జెడ్పిటిసి ఉమేష్ తదితర నాయకులు



**అగళి,జూన్ 10 మనం న్యూస్:** మండలవ్యాప్తంగా వున్న రైతు సేవాకేంద్రాలలో 2025 ఖరీఫ్ సీజన్లో వేరుశనగ పంట సాగు చేసే రైతులకు ప్రభుత్వం 40శాతం రాయితీతో సరఫరా చేసిన వేరుశనగ విత్తన కాయలను మండల జడ్పిటిసి ఉమేష్ తదితర టిడిపి నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం పంపిణి చేసామని అగళి మండలం రైతు సేవ కేంద్రం సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో విత్తన వేరుశెనగ పంపిణీ కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. కావున రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి ఒక్కరూ వ్యాసచివాలయ రైతు సేవ కేంద్రానికి వెళ్లి విత్తన వేరుశనగ విత్తన కాయలను తీసుకోవాలని తెలిపారు. విత్తనకాయలు కావాల్సిన రైతులందరికి విత్తన కాయలను పంపిణి చేయడం జరుగు తుందన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులందరూ రిజిస్ట్రేషన్ చేయించుకుని ప్రతి ఒక్కరూ సద్వినియోగంచేసుకోవాలనికోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, మాజీసింగల్విండో అధ్యక్షులు శ్రీనివాస్, ఇరిగేపల్లి సర్పంచ్లక్ష్మమ్మలింగరాజు,మాజీసర్పంచ్ నింగన్న, మార్కెట్యార్డ్ డైరెక్టర్లు శివరాములు,శిల్ప కెంచు యాదవ్,మాజీఎంపీపీనరసింహప్ప, సీనియర్ నాయకులుశ్రీనివాసచారి,డాక్టర్కృష్ణప్ప,టీపుడి రాజన్నతోపాటు తదితర టిడిపి నాయకులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు



# పంట నష్టపోయిన రైతులను ఆదుకోండి

- లక్షల్లో పెట్టుబడి గాలి వానకు పంట నష్టం - ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని విన్నపం - రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి పాటిల్ కురుబ శ్రీనివాసులు

**బెలుగుప్ప జూన్ 10 మనంన్యూస్ :** గాలి, వాన కారణంగా మండల వ్యాప్తంగా బీర తోటలు, మరియు మొక్కజొన్న తోటలో సాగుచేసిన పంటలు రైతులు తీవ్రంగా నష్టపోయారని వాళ్లను అన్ని విధాలుగా ఆదుకోవాలని రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి పాటిల్ కురుబ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం రాత్రి కూసిన భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా వందల ఎకరాలలో బీర అంతేకాకుండా మొక్కజొన్న పంటలు సాగు చేసినరైతులుతీవ్రంగానష్టపోయారనిఆయన అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీదేవి అనే మహిళ రైతు 50



రోజులక్రితం8ఎకరాలలోబీరపద్దను సాగు చేశారు. అయితే సోమ వారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పంట మొత్తం నెల కొరగడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న వైఎస్ఆర్ పార్టీకి చెందిన రాష్ట్ర బీసీ సెల్ సమ్యుక్త కార్యదర్శి పార్టీ శ్రీనివాసులు ఆ పొలాన్ని సందర్శించి రైతుల బాధలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగాశ్రీనివాసులు మాట్లాడుతూ మండలం లో బీర, మొక్కజొన్న పంట నష్టపోయిన ప్రతి ఒక రైతును ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగానక్కలపల్లిరైతు లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ 8 ఎకరాలలో దాదాపు 10 లక్షలు పెట్టుబడి పెట్టి పంట సాగు చేశామని ఆయన తెలిపారు. అకాల ముగాగాలి,వానరావడంతో తాము తీవ్రంగా పంట నష్టపోయామన్నారు. కావున ప్రభుత్వం తమను అన్ని విధాల ఆదుకోవాలని ఆయన కోరారు.

# అంగన్వాడి కేంద్రాలలో ఘనంగా అంగన్వాడీ పిలుస్తుంది కార్యక్రమం



**అగళి,జూన్ 10 మనంన్యూస్ :** మండలంలోని పలు పంచాయతీలో గల అంగన్వాడీకేంద్రాలలో మంగళవారం ఆయా అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో కిషోరి వికాసం,అంగన్వాడి పిలుస్తుంది కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం లో ఉన్న అన్ని అంగన్వాడి సెంటర్ పరిధిలోని జూన్ 9వ తేదీ నుంచి 17వ తేదీ వరకు అంగన్వాడీ పిలుస్తుంది కార్యక్రమం ప్రతి అంగన్వాడి సెంటర్ పరిధిలో చేయాలని అలాగే 12వ తేదీ సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమము అన్ని అంగన్వాడి సెంటర్ పరిధిలో చేయాలి అని ఐసిడిఎస్ సిడిపిఓ నాగమల్లేశ్వరి సూపర్వైజర్ లీలావతి ఆదేశించారన్నారు. అందులో భాగంగానే మంగళ వారం ఇనగలూరు పంచాయతీలో గల తొనసనపల్లి సెంటర్లో, నరసంబూది పంచాయితీ లో గల రెండవ సెంటర్లో, హెచ్చిహళ్ళి పంచాయతీలో గల ఉల్లేకెర సెంటర్లో, రావుడి పంచాయతీలో గల కరిదాసనపల్లి సెంటర్లో, కిషోరి వికాసం,అంగన్వాడీ పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ పరిధిలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి కార్యకర్తలు పార్వతమ్మ, సుశీలమ్మ, పద్మ, సుజాత,అనిత లక్ష్మి, గంగమ్మ, తిమ్మక్కలక్ష్మి, రమ్య, రంగలక్ష్మి, వీణ,రమాదేవి, అరుణ, మంజుళ,లక్ష్మి,రూప,నాగరత్న, రంగమ్మ, ఆయాలు,ఆశా కార్యకర్తలు, కిషోరి బాలికలు, అంగన్వాడి చిన్నారులు, చిన్నారుల తల్లులు, పాల్గొన్నారు



# వైబి హళ్లి గ్రామంలో జరిగిన శ్రీ మారమ్మ జాతరలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి



**మడకశిర,జూన్ 10,మనంన్యూస్:** మడకశిర మండలం, వైబి హళ్ళి గ్రామంలో మంగళవారం జరిగిన శ్రీ మారమ్మ జాతర మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎం. తిప్పే స్వామి పాల్గొన్నారు. గ్రామ పెద్దలు కరుణాకర్ రెడ్డి ఆహ్వానం మేరకు శ్రీ మారమ్మ హారతి ఉత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించి,మహమంగళ హారతి,తీర్థ ప్రసాదం స్వీకరించారు. అనంతరం. మాజీ జడ్పీటీసీ కరుణాకర్ రెడ్డి నివాసం చేరుకుని కుటుంబ సభ్యులు,బంధువులు,పార్టీ శ్రేణులను ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ ధన్యవాదాలు తెలియజేసారు. విందు భోజనంలో పాల్గొన్నారు. అదే విధంగాడీలర్ముద్దప్పఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పాలకరిం చారు. తమ ఆహ్వానం మన్నించి తమ నివాసంనకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్యేకు వారు శాలువాకప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో వైసీపీనాయకులు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# రొళ్లలో ప్రభుత్వ రాయితీ వేరుశనగ విత్తన కాయలు పంపిణీ ప్రారంభం

- రాష్ట్ర కుంచిటివక్కలిగా సాధికారత సమితి కన్వీనర్ పాండురంగప్ప



**రొళ్ల,జూన్ 10,మనంన్యూస్:** 2025 ఖరీఫ్ లో వేరుశనగ పంట సాగుచేసే మండలంలోని రైతులకు ప్రభుత్వ రాయితీ వేరుశెనగ విత్తనకాయల పంపిణిని మంగళవారం రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత సమితి కన్వీనర్ వివిం పాండురంగప్ప ప్రారంభించారు. మండల కేంద్రమైన రొళ్ల రైతు సేవా కేంద్రంలో కన్వీనర్ పాండుతో పాటు,మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గురుమూర్తి,మండల కన్వీనర్ దాసిరెడ్డి,యువ నాయకులు రవికుమార్,రొళ్ల కొండరామకృష్ణ,మండలవ్యవసాయశాఖ అధికారులు కలసి రైతులకు ప్రభుత్వరాయితీవిత్తన వేరుశనగ కాయలను పంపిణి చేసారు. ఈ సందర్భంగా పాండురంగప్ప మాట్లాడుతూ ప్రభుత్వం 40శాతం సబ్సిడి విత్తన కాయలను రైతులుసద్వినియోగంచేసుకునిలబ్ధిపొందాల్సిందిగాఅయనకోరారు. ఈ కార్యక్ర మంలోరైతు సేవాకేంద్రాలఇంచార్జీలు,కూటమినాయకులు,రైతులు పాల్గొన్నారు.



## షైనింగ్ స్టార్ అవార్డు పొందిన విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు



**గార్లదిన్నె జూన్ 10 మనంన్యూస్** : మండలం పరిధిలోని ముకుందాపురం గ్రామంలో గ్రామానికి చెందిన ఎస్సీ విద్యార్థి అమూల్య కేజీబీవీ గార్లదిన్నె పాఠశాల లో పదవ తరగతి మార్కుల్లో మండలంలో రెండో ర్యాంకు సాధించి కలెక్టర్ చేతుల మీదుగా సైనింగ్ స్టార్ అవార్డు ప్రశంసా పత్రం 20వేల నగదు తీసుకోవడం జరిగింది. మంచి మార్కులు సాధించి షైనింగ్ స్టార్ పత్రం పొందిన అమూల్య ను విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తరఫున ఆ విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేశాము ఇంకా మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా తెలియజేశాం. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న, డివిజనల్ సభ్యులు లోలూరు కుల్లాయప్ప, విద్యార్థి తాత అసిత్తు, సావిత్రమ్మ,నాగేంద్ర, రాము, మహేంద్ర,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గౌస్ మోద్దిన్



**అనంతపురం సిటీ ప్రతినిధి జూన్ 10 మనంన్యూస్** : ఎంతోమంది క్యాన్సర్ బాధితుల ప్రాణాలు నిలుపుతూ, తన తండ్రి గౌరవ మర్యాదలను కాపాడుతున్న నందమూరి బాలకృష్ణ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని జిరాయతీ గౌస్ మొద్దిన్ పేర్కొన్నారు. హిందూపురం ఎమ్మెల్యే, నటసింహం, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సంద ర్భంగా హైదరాబాద్ లోని బాలకృష్ణ నివాసంలో కలిసి అనంతపురం బాల కృష్ణ అభిమాన సంఘ జిల్లా అధ్యక్షుడు గౌస్ మోద్దీన్ పుట్టినరోజు శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్నటి రోజున అఖండ2టీజర్ ద్వారా అభిమానులకు నూతన ఉత్తేజాన్ని ఇచ్చారని తెలిపారు. తండ్రి వారసత్వాన్ని పునికిపుచ్చుకొని నటనలోను, రాజకీయం లోనూ శైలిలో ముందుకెళ్తున్నారన్నారు.పద్మభూషణ్,అంతర్జాతీయఎన్టీఆర్ నేషనల్ అవార్డుల ను అందుకున్నారన్నారు. ఆయన ఇలాగే ప్రజలకు సేవ చేస్తూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని గౌస్ మోద్దిన్ ఆకాంక్షించారు.

## గుడిబండ శ్రీ తుమ్మలమారమ్మకు విశేష పూజలు

**గుడిబండ,జూన్ 10,మనంన్యూస్**: మండలకేంద్రమైన గుడిబండ గ్రామ దేవత శ్రీ తుమ్మల మారమ్మకు మంగళవారం విశేష పూజలు నిర్వహించినట్లు దేవా లయం ప్రధాన పూజారులు వాల్మీకి తిప్పేస్వామి తెలిపారు. ఉదయం అమ్మవారికి వివిధ అభిషేకములు,కుంకుమర్చనలు జరిపి,అమ్మవారికి పూజారప్పకొత్తగాతయారుచేయించినప్రభావళితోవెండి,బంగారు,ఇత్తడి, తామర, కంచుపంచలోహాల కవచంతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి, నైవేద్యం సమర్పించి,మహామంగళహారతి,తీర్థప్రసాదంవినియోగించారు.భక్తుల కోర్కెలు తీరుస్తున్నకొంగుబంగారంశ్రీతుమ్మలమారమ్మదర్శనంకోసం భక్తులు అధికాశంఖ్యలోతరలిరావడంవిశేషం.ఈ ప్రాంత భక్తులేకాక, కర్నాటక,ఉమ్మడి అనంతపురముజిల్లాలకుచెందినవివిధప్రాంతాలనుంచిభారీఎత్తునభక్తులు పాల్గొన్నారు.





# రైతన్నల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం

▪ ప్రభుత్వ రాయితీలతో వ్యవసాయ పరికరాలు పంపిణీ ▪ వేరుశనగ విత్తన కాయలు పంపిణీ ప్రారంభం ▪ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు





**మడకశిర,జూన్ 10,మనంన్యూస్**: రైతన్నల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వ ద్యేయమని ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు తెలిపారు. మడకశిర మండలంలోని బుళ్ల సముద్రం గ్రామంలో రైతులకు ఖరీఫ్ 2025 వేరుశెనగ విత్తన కాయలను మంగళవారం పంపిణీ ప్రారంభించారు.విత్తన కార్యాలు పంపిణి ప్రారంభం అనంతరం ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,వ్యవసాయ శాఖ మడకశిర ఉప సంచాలకులు కృష్ణ మీనన్,మండల వ్యవసాయ శాఖ అధికారి వద్దే తిమ్మప్ప తదితరులు కలసి ప్రభుత్వం 50,80 శాతంలతో మంజూరు చేసిన వ్యవసాయ పరికరాలను లబ్ధిదారులైన రైతులకు పంపిణి చేసారు. రైతులకు ప్రభుత్వం ఆధునిక వ్యవసాయ అవసరాల కోసం నూతనంగా మంజూరు చేసిన కిసాన్రోనుడ్రోన్నువారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రోన్ ద్వారా పురుగుమందుల పిచికారి, నానో ఎరువుల పిచికారి ఎంతో సులభతరం అవుతుందన్నారు.వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానంతో అందిపుచ్చుకోవాలన్న సదుద్దేశంతో తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో వ్యవసాయ పనులు చేపట్టే విధంగా రైతులకు ఎక్కువ ఖర్చులు లేకుండా వ్యవసాయం చేసే విధంగా నూతనంగా పరికరాలను 50 శాతం ప్రభుత్వ రాయితీలో పవర్ టిల్లర , 80 శాతం రాయితీ తో కిసాన్ డ్రోన్, వ్యవసాయ పరికరాలను పంపిణి చేయడం జరుగుతుందన్నారు.కావున అవసరమున్న రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మడకశిర సహాయ సంచాలకులు కృష్ణ మీనన్, మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ , మాజీ సర్పంచ్ జైపాల్,సచివాలయం సిబ్బంది,రైతు సేవా కేంద్రం సిబ్బంది,కూటమి నాయకులు,రైతులు,ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా అమరాపురంలో కిషోరి వికాసం ముగింపు

– గుడిబండ సీడీపీఓ గంగా రత్నమ్మ



**అమరాపురం,జూన్ 10,మనంన్యూస్:** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కిషోరి వికాసం ముగింపు కార్యక్రమంను మంగళవారం మండల కేంద్రమైన అమరాపురంలోనిమండలప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనలో ఘనంగా నిర్వహించినట్లు గుడిబండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ గంగరత్న తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీఓ రామారావు హాజరయ్యారు.ఈ సందర్బంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాల్లో పిల్లలకు,కిషోర బాలికలకు,గర్భిణీస్త్రీలకు,బాలింత లకు అంగన్వాడీ కే%శీ%ద్రాలు ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలు మరచి పోలేని వన్నారు.పిల్లల తల్లీతండ్రులు తమ బంగారు భవిష్యత్ కోసం అంగవాడి కేంద్రాల్లో చేర్పించాలన్నారు.తమ పిల్లలను బాగా చదివించి మంచి ఉన్నత శిరాలకు చేరుకునే విదంగా తమవంతు బాధ్యతగా పాటు పడాల్సిందిగా ఎంపీడీఓ కోరారు.సీడీపీఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా సహకరించాల్సిందిగా ఆమె తెలిపారు.బాల్య వివాహాలను తల్లీ తండ్రులు ఎలాంటి పరిస్థితులలో కూడా ప్రోత్సాహించ కుండా మంచి విద్య బుద్దులు నేర్పించాల్సిందిగా ఆమె పలు సూచనలు,సలహాలు నిచ్చారు.అనంత బాల్యవివాహా లను ఎప్పుడు ప్రోత్సాహించమని బాలికల తల్లీ తండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ కమలమ్మ, టిడిపి మండల కన్వీనర్ గణేష్, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు బంగారుపాళ్యం తిప్పేస్వామి, అంగన్వాడీ యూనియన్నరకురాళ్లునాగమణి,జ్యోతి తదితరులు మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు,సిబ్బంది,కిషోర బాలికలు వారి తల్లీతండ్రులు పాల్గొన్నారు.



# రాష్టంలో మహిళలకు రక్షణ కరవు..ప్రభుత్వమే బాధ్యత వహించాలి

జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ...మహిళలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా



**అనంతపురం. జూన్ 10 మనం న్యూస్ ప్రతినిధి:** రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరవైందని ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యాచారాలు వంటి సంఘటనలను నిరసిస్తూ మంగళవారం వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు, స్థానికజిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఎదురుగా డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ నేతృత్వంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు రాజ్యంగా రచయిత డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలతో నివాళులు అర్పించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగాచైర్పర్సన్బోయగిరిజమ్మ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి జీవించే హక్కు కల్పించారన్నారు.కానీ రాష్ట్రంలో మహిళలకు, బాలికలకు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు రోజు రోజుకు భద్రత కరవైందన్నారు. దీనికి కూటమి ప్రభుత్వం భాధ్యత వహించి ప్రజలకు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.ప్రభుత్వంఏదైనా ప్రజా సంక్షేమం కోసంపాలనసాగించాలన్నారు. రాష్ట్రంలో మహి ళల రక్షణ అగమ్యగోచరంగామారిం దన్నారు. ఆడపిల్లల తల్లి తండ్రులుపిల్లలనుబయటకుపంపడానికి ఆలోచించే దుస్థితి ఏర్పడిందన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిభాధ్యతవహించాలన్నారు. ఎమ్మెల్సీ మంగమ్మ, అనంతపురము నగర పాలక సంస్థడిప్యూటీమేయర్ వాసంతి సాహిత్య, వై.యస్ .ఆర్.కాంగ్రెస్ పార్టీమహిళానాయకురాళ్లు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే బాలకృష్ణ స్ఫూర్తితో నిరుపేదలకు చీరలు పంపిణీ



**హిందూపురం టౌన్ జూన్ 10 మనం న్యూస్ :** హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని టిడిపి నాయకుడు రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవినహళ్లి ఆనంద్ కుమార్ సౌజన్యంతో500 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు,ఈ సందర్భంగా పలని నగర్ ,ఇందిరానగర్ ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే బాలకృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ఉన్న సేవస్ఫూర్తితోసమాజానికిసేవచేయాలన్న ఉద్దేశంతో 500 మంది మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగిందని ఆనంద్ కుమార్ తెలిపారు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయానికి అనుగుణంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఓ ప్రక్క సినిమా రంగంలో మరో ప్రక్క రాజకీయ రంగంలో రాణిస్తూ [?] సమాజానికి ఎంతగానో దోహద పడుతున్నారని పేర్కొన్నారు, ఆయన నేర్పిన సామాజిక స్ఫూర్తితో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టడానికి తన వంతు కృషి చేస్తానని ఆనంద్ కుమార్ తెలిపారు, అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు, మహిళలు ఎంతో ఆనందంతో చీరలు తీసుకొని ఆనంద్ కుమార్‌కుకృతజ్ఞతలుతెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య ,బాలాజీ కౌన్సిలర్ రాఘవేంద్ర, సీనియర్ నాయకుడు గ్రీన్ పార్క్ నాగరాజ్, నాయకులు మంగేష్, సుమో సీనా జనసేన పార్టీ నాయకుడు నిమ్మకాయల రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.



# "కిశోరి బాలికల వికాసం - బాల్య వివాహాల నిర్మూలన"పై అవగాహన కార్యక్రమం



**గార్లదిన్నె జూన్ 10 మనంన్యూస్ :** మహిలాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, అనంతపురం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం. నాగమణి ఆదేశాల మేరకు, శింగనమల సీడీపీఓ లలితమ్మ ఆధ్వర్యంలో "కిశోరి వికాసం - బాల్య వివాహాల నిర్మూలన" పై అవగాహన కల్పించే ముగింపు కార్యక్రమాన్ని బుక్క రాయ సముద్రం మండలంలోని బుక్కరాయసముద్రం మండలం రెడ్డిపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామ, వార్డు స్థాయిలో కిశోరి బాలికల సాధికారత కోసం వేసవి సెలవుల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బాల్య వివాహాలు బాలికల భవిష్యత్తుపై కలిగించే ప్రతికూల ప్రభావాలను గురించి వివరిస్తూ, బాలికల ఆరోగ్యంపై, విద్యపై, వారి అభివృద్ధిపై వాటి ప్రభావం ఎంత తీవ్రమై ఉంటుందో గురించి అవగాహన కల్పించారు. పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలు, సేవల గురించి కూడా సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అన్నపూర్ణ, డీసీపీయూ సంస్థకు చెందిన సోషల్ వర్కర్ శ్రీమతి డి. వసంత లక్ష్మిరెడ్డిపల్లి, రేకులకుంట, అమ్మవారిపేట, సిద్దంపేట అంగన్వాడీ కార్యకర్తలు విమల, సుజాత, స్వాతి, వెంకటలక్ష్మి, ఈశ్వరమ్మ, సుశీలమ్మ, శైలజ, అలివేలమ్మ, శాంతి, అంగన్వాడీ హెల్పర్ లక్ష్మినారాయణమ్మ మరియు కిషోరి బాలికలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ తరహా కార్యక్రమాల ద్వారా బాలికల్లో స్వీయవిశ్వాసం పెరిగి, బాల్య వివాహాల నిరోధంలో సమాజం ముందడుగు వేస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# సాక్షిపై ప్రజా సంఘాల నిరసనాగ్రహం

- అమరావతి ప్రాంత మహిళలపై వ్యాఖ్యల మీద పెద్ద ఎత్తున నిరసన
- టవర్ క్లాక్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు నిరసన ప్రదర్శన
- సాక్షిని రెండు రాష్ట్రాల్లో బ్యాన్ చేయాల్సిందేనన్న నాయకులు



**అనంతపురం సిటీ ప్రతినిధి జూన్ 10 మనంన్యూస్ :** అమరావతి ప్రాంత మహిళలపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో సాక్షికి వ్యతిరేకంగా నిరసనాగ్రహాలు కొనసాగుతున్నాయి. అనంతపురంలో ప్రజా సంఘాలు, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమం పెద్ద ఎత్తున సాగింది. నగరంలోని టవర్ క్లాక్ వద్ద నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఈ ప్రదర్శన నిర్వహించారు. సప్తగిరి సర్కిల్ వద్ద బైఠాయించి సాక్షి పత్రికలను దహనం చేశారు. అమరావతి వేశ్యల రాజధాని అంటూ సాక్షి డిబేట్లో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యల మీద తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యతా సంస్కారం లేని ఒక వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటే సీనియర్ జర్నలిస్టుగా ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావు ఎందుకు ఖండించలేదని వారు నిలదీశారు. కొమ్మినేని శ్రీనివాసరావుని అరెస్టు చేసిన విధంగానే కృష్ణంరాజును కూడా వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఈ వ్యాఖ్యల మీద సాక్షి పత్రిక నడుపుతున్న భారతీ రెడ్డి తో పాటు జగన్ రెడ్డిలు కూడా దీనికి క్షమాపణ చెప్పాలన్నారు. అమరావతి ప్రాంతం మీద మొదటి నుంచి ఏదో ఒక రకంగా కుట్రలు పన్నుతున్నారని ఇప్పుడు ఏకంగా మహిళలను కించపరిచే విధంగా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వారి పైశాచికానందానికి [?] నిదర్శనం అన్నారు. దేవతల రాజధానిగా గుర్తింపు పొందిన అమరావతిని ఈ స్థాయిలో కించపరుస్తున్నారంటే వీరికి సభ్యత సంస్కారం ఉందా అని నిలదీశారు. వెంటనే సాక్షి పత్రికను, టీవీని రెండు రాష్ట్రాల్లో బ్యాన్ చేయాలని మహిళా నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు,తెలుగుమహిళలు,విద్యార్థిసంఘాలు,పెద్దఎత్తున పాల్గొన్నారు.



# ప్రభుత్వ రాయితీ వేరుశనగ విత్తన కాయలను సద్వినియోగం చేసుకోండి

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి**



**గుడిబండ,జూన్ 10,మనంన్యూస్:** ఖరీఫ్ 2025లో వేరుశనగ పంట సాగుచేసే రైతులకు ప్రభుత్వం 40శాతం రాయితీతో పంపిణి చేస్తున్న వేరుశనగ విత్తనకాయలను మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి తెలిపారు. గుడిబండ మండలం గుడిబండ -1 రైతు సేవ కేంద్రంలో మంగళవారం విత్తన వేరు శనగ కాయలను రైతులకు పంపిణి ప్రారంభించారు. శ్రీనివాసమూర్తితో పాటు టిడిపి మండల కన్వీనర్ మద్దనకుంటప్ప,గుడిబండ మండల వ్యవసాయశాఖ అధికారి వీరనరేష్ నాయకులతో కలసి విత్తన కాయల పంపిణి ప్రారంభించారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో ప్రభుత్వ రాయితీ విత్తనాకాయల పంపిణి ప్రారంభమైంది. ఈ సందర్బంగా ఎఓ మాట్లాడుతూ ఈసారి గుడిబండ మండలం నకు 2200 క్వింటాళ్లు కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటివరకు 2115 మంది రైతులకు గాను 1853 క్వింటాళ్ల వేరుసెనగను రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో మంగళవారం విత్తన వేరుశనగ పంపిణీ చేయడం జరిగిందన్నారు. కావాల్సిన రైతులు కూడా రైతు సేవ కేంద్రంలో నమోదు చేసుకొని వేరుశనగ విత్తనకాయలను పొందగలరని అయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం అధికారులు రాధిక, రమేష్, రైతులు, ఆస్పత్రి కమిటీ మాజీ చైర్మన్ శివకుమార్,జమ్ముల బండ మాజీ సర్పంచ్ శ్రీనాథ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పురుషోత్తం, రాజేంద్ర, భోజరాజు, ప్రకాష్, నజీర్, మండల మైనారిటీ అధ్యక్షురాలు షబానా, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# యువతి, యువకులు నిరుద్యోగులు జాబ్ మేళాలో పాల్గొని ఉపాధి పొందండి

**ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**



**గార్లదిన్నె జూన్ 10 మనం న్యూస్:** యువతి, యువకులు నిరుద్యోగులు జాబ్ మేళాలో పాల్గొని ఉపాధి పొందాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని బుక్కరాయసముద్రం మండలం, కొర్రపాడు సమీపంలో బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించే జాబ్ మేళా ఏర్పాట్ల పై మండల అధికారులుతో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐ.టి.,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ల చొరవతో వివిధ కంపెనీలు, ఐ.టి. సంస్థలు పెట్టుబడులుతో ముందుకు రావడం, నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ తరపున జరిగే కార్యక్రమంలో దాదాపు 50 పైగా వివిధ కంపెనీ లు పాల్గొంటాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళా కార్యక్రమాలు ఏర్పాటు చేయడమైనది. 11-06-2025వ తేదీన ఉదయం 9.30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరిగే జాబ్ మేళా కార్యక్రమంలో 10వ తరగతి, ఇంటర్, డిప్లొమో, డిగ్రీ,బి.టెక్, పీజీ పూర్తిచేసిన నిరుద్యోగ యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి చూపకుండా, నిరుద్యోగ భృతి రద్దు చేసి, నిరుద్యోగులకు మానసిక క్షోభ పెట్టించందని ఆరోపించారు. యువగళం పాదయాత్ర లో, మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా నిరుద్యోగులకు 20 లక్షల మందికి ఉపాధి కల్పన కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.



# ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

**- అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో రేపు, ఎల్లుండి భారీ వర్షాలు కురిసే అవకాశం - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 10 మనంన్యూస్ :** అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో రేపు, ఎల్లుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్‌డాక్టర్‌వినోద్‌కుమార్‌తెలిపారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ సూచనల మేరకుభారీవర్షాలుకురిసేఅవకాశంఉన్ననేపథ్యంలోఉమ్మడి జిల్లాల ప్రజలంతా సరైన జాగ్రత్తలు తీసుకుని అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# నేడు పిసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల అనంతకు రాక



**అనంతపురం జూన్ 10 మనంన్యూస్ ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై. ఎస్.షర్మిలా రెడ్డి బుధవారం అనంతపురం రానున్నారు. స్థానిక కాంగ్రెస్‌పార్టీకార్యాలయంలో ఉదయం 10 గం.లకు విస్తృత స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నారు. పీసీసీ అధ్యక్షురాలు వై. ఎస్.షర్మిళ పర్యటనకు తగిన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై. మధుసూదనరెడ్డి తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో జరుగబోవు సమావేశానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## శ్రీ ద్యామలాంభ దేవికి ప్రత్యేక పూజలు



**అమరాపురం,జూన్ 10,మనంన్యూస్:** కుంచిటివక్కలిగర,సోమేనళ్ళి జాన కల్లు గోత్రంనకు సంబందించిన కర్నాటకలోని చిత్రదుర్గ జిల్లా హిరే గుంటునూరు శ్రీ ద్యామలాంభ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవాలయం ప్రధాన పూజారప్ప మంజునాథ్ తెలిపారు. అమ్మవారికి ఉదయం వివిధ అభిషేక ములు,కుంకుమర్చనలు జరిపి,ప్రత్యేక అలంకరణ చేసి, నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదం వినియోగిం చారు.దేవాలయం అభివృద్ధి కమిటీ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో భక్తులకు అన్నసంతర్పణ చేపట్టారు.ఈ కార్యక్రమం లో కర్నాటక,ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలు పంపిణీ



**గార్లదిన్నె జూన్ 10 మనంన్యూస్:** మండల పరిధిలోని మర్తాడ గ్రామంలో రైతు భరోసా కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి సోమశేఖర ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు అనంతరం మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ మాట్లా డుతూ ఒక్కో బ్యాగ్ ఫుల్ కాస్ట్ 2790/- సబ్సిడీ - 1116/- ఫార్మర్ షేర్ :1674/- ఎప్పటివరకు వరకు గార్లదిన్నె మండలంలో రైతు సేవా కేంద్రల లో 462 ఫార్మర్స్ , 400కీ టల్స్ రిజిస్ట్రేషన్ చేస్కోవడం జరిగింది. అందులో 214 మంది రైతులు 180 క్వింటాలు పంపిణీ చేయడం జరిగింది. వేరు శనగ కావాల్సిన రైతులకు భూమి పాస్ పుస్తకం, ఆధార్ఫోన్ నెంబర్తో వెళ్లి రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేస్కోని నగదు చెల్లించాలని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలోమాజీ ఉపసర్పంచ్ చల్లా నాగరాజు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఆవుల శ్రీనివాసులు , కే వెంకటేష్ , పయ్యా వుల సుబ్బారావు వార్డునెంబర్,రాము వార్డు మెంబర్, తదితరులుకోటంక గ్రామం లో సర్పంచ్ లక్ష్మియెర్రిస్వామి ఇతరులు వీఎ ఏ నరేష్, హరిత ,ప్రవేహేవహిహాజరయ్యారు

## ఘనంగా పద్మ భూషణ్ నట సింహం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

**మడకశిర,జూన్ 10,మనంన్యూస్:** పద్మ భూషణ్ అవార్డు గ్రహీత,నట సింహం,హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మడకశిర పట్టణలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాలయ్య జన్మదినోత్సవం సందర్బంగా ఎమ్మెల్యే ఎఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి తదితరులు పార్టీ శ్రేణులతో కలసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సినీ హీరోగా,ఎమ్మెల్యే గా,సమాజ సేవకుడిగా అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు లక్ష్మీనారాయణ, టిడిపి నాయకులు,నందమూరి అభిమానుల సంఘం నాయకులు, బాలయ్య అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.




## డబుల్ ఇంజన్ సర్కార్ తో ప్రగతి వైపు ఏపీ అడుగులు పడ్డాయి

- వైసీపీ హయాంలో ఐదేళ్ల కేంద్ర ప్రభుత్వాలను వినియోగించుకోలేని దుస్థితి ఉండేది
- నిధులు పక్కదారి పట్టించి రాష్ట్రాన్ని నాశనం చేశారు
- వికాస్ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- కేంద్ర సాయంతో సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడపిస్తున్నారు






**అనంతపురం సిపి ప్రతినిధి జూన్ 10 మనం న్యూస్ :** డబుల్ ఇంజన్ సర్కార్ తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతి వైపు నడుస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. 11సంవత్సరాల భారతీయ జనతా పార్టీపై నగరంలోని ఒక ప్రైవేటు హోటల్లో వృత్తి నిపుణుల సదస్సు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ తో పాటు ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో విధ్వంసం తర్వాత ప్రజలు అన్ని ఆలోచించి ఎన్డీఏకి అధికారం ఇచ్చారన్నారు. రాష్ట్రంలో ఎన్నో వ్యవస్థలు విధ్వంసం అయ్యాయని గత ఐదేళ్లలో కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని తీసుకోలేకపోయారన్నారు. కేంద్రం నుంచి వచ్చిన నిధుల్ని వైసీపీ నాయకులు దారి మళ్లించారన్నారు. కానీ ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని డబుల్ ఇంజన్ సర్కార్ ఏడాది కాలంలోనే ఎంతో ప్రగతి సాధించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా 14 వేల 479 కోట్లు వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వంలో 82 కేంద్ర పథకాలు మళ్లీ పట్టాలెక్కాయన్నారు. రాష్ట్రంలో కొన్ని లక్షల మందికి చేకూరుతోంది, తాగునీటి సౌకర్యం, రహదారులు, అభివృద్ధి పనులకుఊతం వచ్చిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వెనుకబడిన వర్గాలకు, మహిళలకు, శిశువులకు, గర్భిణులకు ప్రయోజనం కల్పించడమే కాకుండా, గ్రామాలలో అనేక వసతుల కల్పనకూ కేంద్ర పథకాలు ఉపయోగపడేవన్నారు. గతంలోజగన్సర్కారుఆపథకాలపేరుతోనిధులుతీసుకుని దారి మళ్లించేసిం దన్నారు. ఆ పథకాలకు రాష్ట్రవాటా ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించిం దన్నారు. ఈ పరిస్థితుల నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో మళ్లీ రాష్ట్రంలోఅభివృద్ధిదిశగానడుస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రన్న ధ్యేయం






- రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తన వేరుశనగ కాయలు పంపిణీ
- గత పాలనలో రైతు సంక్షేమాన్ని వైసిపి పూర్తిగా గాలికి వదిలేసింది
- విత్తన వేరుశనగ కాయల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడి

**ఆమడగూరు జూన్10 మనం న్యూస్ :** రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజక వర్గంలోని నల్లమాడ ,ఓడి చెరువు, అమడగూరు మండలాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు ఏర్పాటుచేసిన వేరుశన కాయల పంపిణీ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై మాట్లాడారు. రైతులకు సకాలంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తన వేరుశెనక్కాయలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రైతుసంక్షేమాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జూన్ 21 అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఖాతాల్లోకి నిధులు జమ చేయ నున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తోందని పేర్కొన్నారు ఇలాంటి మంచి ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తుపెట్టుకోవాలని కోరారు. ఒక్కొక్క రైతుకు 40 శాతం రాయితీతో ఒక పాస్ పుస్తకానికి మూడు బస్తాల చొప్పున వేరుశనగ విత్తన కాయలను అందిస్తోందని తెలిపారు. ప్రతి రైతు విత్తన వేరుశనక్కాయలు పొంది సకాలంలో పంటలు సాగు చేసుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి రైతాంగానికి సూచించారు. ఒక 30కిలోల బస్తా ప్రభుత్వ రాయితీ 40 శాతం పోను 16 74 రూపాయలు చెల్లించి గరిష్టంగా మూడు బస్తాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు మండలాల కన్వీనర్లు గోపాల్ రెడ్డి మాజీ.జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీటీసీ రాజారెడ్డి వెంకట్ రెడ్డి సుధాకర్ రెడ్డి భాస్కర్ రెడ్డి నాగేంద్ర రెడ్డి రాజారెడ్డి శివారెడ్డి కృష్ణమూర్తి. బి ఎన్ మూర్తి టైలర్ రామంజి శివారెడ్డి రమణ టైలర్ రంగారెడ్డి నారాయణ నంజప్ప బోడెప్ప శంకర కిష్టప్ప నాగరాజు ప్రసాద్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరాపురంలో ప్రారంభమైన ప్రభుత్వ రాయితీ విత్తన వేరశనగ

### - మండల వ్యవసాయ శాఖ అధికారి మంజునాథ్



**అమరాపురం,జూన్ 10,మనంన్యూస్:** ఖరీఫ్ 2025లో వేరుశనగ పంట సాగుచేసే రైతులకు ప్రభుత్వం పంపిణి చేస్తున్న సబ్సిడీ వేరుశనగ విత్తన కాయల పంపిణిని మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో ప్రారంభించినట్లు అమరాపురం మండల వ్యవసాయశాఖ అధికారి మంజునాథ్ తెలిపారు. మండల కేంద్రమైన అమరాపురం,మద్దనకుంట రైతు సేవకేంద్రాల లో ఎఓతో పాటు మాజీ జడ్పీటీసీ కె.నరసింహమూర్తి, మద్దనకుంట సర్పంచ్ గోవిందప్ప,మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి,మండల కన్వీనర్ గణేష్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎస్.కె చంద్రశేఖర్ గుప్తా, నాయకులు తదితరులు కలసి రైతులకు రాయితీ విత్తన కాయలను పంపిణి చేసారు. ఈ సందర్బంగా ఎఓమాట్లాడుతూ ఈ సారిమండలానికి 2100 క్వింటాళ్లు కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో 1503 మంది రైతులకు గాను 1353 క్వింటాళ్ల వేరుసెనగను రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో మంగళవారం వేరుశనగ పంపిణీ చేయడం జరిగిందన్నారు. విత్తన కాయలు కావాల్సిన రైతులు ఆయా రైతు సేవ కేంద్రంలో నమోదు చేసుకొని వేరుశనగ విత్తనకాయలను పొందవచ్చన్నారు. కావున మండలంలోని రైతులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాల్సిందిగా ఎ ఓ మంజునాథ్ కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం అధికారులు మోహన్, సౌమ్య మహాలక్ష్మి,కూటమి నాయకులు,రైతులు పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్‌కు సన్మానం



**కనేకల్ జూన్ 10 మనంన్యూస్ :** మండలంలోని ఫర్టిలైజర్స్ యజమానులు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలో రాయదుర్గం మార్కెట్ యార్డ్ నూతన డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కనేకల్ మండలానికి చెందిన చాంద్ భాషాకు పూలమాలతో సాల్వతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఫర్టిలైజర్స్ యూనియన్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న చాంద్ భాషా కు, రాయదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా అవకాశం రావడం మాకు ఎంతో ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తపరిచారు. చిన్న వయసులోనే మండల స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు పదవులు అర్థించి పలువురు మన్ననలు పొందుతున్నచాంద్‌బాషాఆదేవుడిఆశీస్సులతోఆయురారోగ్యాలతో భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు పొందాలని పేర్కొన్నారు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా నియమితులైన నేపథ్యంలో రైతులకు అండగా నిలబడి వారిని అన్ని విధాలఆదుకునేందుకుసంబంధితఅధికారులదృష్టికి,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకుప్రత్యేకచొరవచూపిరైతులనుఆదుకోవాలనివిజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలోమండలంలోనిపలుగ్రామాలఫర్టిలైజర్స్‌యజమానులు,మండల వ్యవసాయఅధికారిశ్రావణ్‌కుమార్,కోరమండల్ మేనేజర్లు, రైతులు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కొరకు భారీ విరాళం



**తనకల్లు జూన్10 (మనం న్యూస్):** తనకల్లు మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లో డాక్టర్‌బి.ఆర్‌అంబేద్కర్‌విగ్రహప్రతిష్ట చేయుచున్నారు. ఈ విగ్రహ ప్రతిష్ట కోసం సంఘ సంస్కర్త ఎవరు విరాళాలు దేవాలయా లకు పేదల కార్యక్రమాలకు నేనున్నానంటూ ముందుకు వచ్చి విరాళం చేసే వ్యక్తి నాయినిచెరుపల్లి కి చెందిన లక్ష్మీపతి తండ్రి కుళ్లాయప్ప 50 వేల రూపాయలు కమిటీ సభ్యులకు మంగళవారం అందజేశారు.ఆయనకు కమిటీ సభ్యులు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్‌అంబెద్కర్ కొక్కంటి క్రాస్ లో పెట్టడం అదేవిధంగా బొంతలపల్లి గ్రామ పరిధిలోనినాయిని చెర్వు పల్లికి చెందిన మా సహోదరుడు లక్మిపతి 50వేలు సహాయంచేయడంఎంతో ఆనందంగా ఉంది అని ఈ సందర్బంగా తెలిపారు.

## ఆగ్రో కెమికల్ లేబుల్స్‌తో నకిలీ ఉత్పత్తులు

### జాగ్రత్తగా పరిశీలించి తీసుకోవాలని సంస్థ ప్రతినిధుల విజ్ఞప్తి

**అనంతపురం, జూన్ 10 మనంన్యూస్ :** వ్యసాయ రంగంలో ఆగ్రో కెమికల్స్ సంస్థకు ఎంతో మంచి పేరు ఉన్న విషయం తెలిసిందే. అయితే దీన్నే క్యాష్ చేసుకోవాలనుకున్న కొందరు వ్యక్తులు నకిలీలకు పాల్పడుతున్నారు. అందులో చాచాని గత ఏడేళ్లుగా అక్రమ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తూ చట్ట విరుద్ధమైన నెట్వర్క్ నిర్వహిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. పేరొందిన ఆగ్రో కెమికల్ లేబుల్స్ గల నకిలీ ఉత్పత్తులను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కర్ణాటక,ఢిల్లీహర్యానా రాజస్థాన్ పంజాబ్ ఉత్తరప్రదేశ్ మధ్యప్రదేశ్ మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రాలలో ఈ నకిలీ వ్యాపారం సాగించడంతో కీలక నిందితుల్లో ఒకరైన రాజేంద్ర చాచాని ని ఈ ఏడాది మే 28న రాజస్థాన్లోని చిత్తోర్ గడ్ జిల్లా బసీ గ్రామంలో స్థానిక పోలీసుల సహాయంతో తెలంగాణ పోలీసులు అరెస్ట్‌చేయడంతోఈనకిలీవ్యవహారంపూర్తిస్థాయిలో బయటపడిందని ఆ సంస్థ ప్రతినిధులుతెలిపారు.కావునరైతులుఆగ్రోకెమికల్స్‌నుపరిశీలించి, నాణ్యమైనవి కొనుగోలు చేసి మంచి దిగుబడులు సాధించాలని వారు కోరారు.

## పోషకాహారంతోనే రెట్టింపు ఆరోగ్యం

**రాప్తాడు, జూన్ 10, మనంన్యూస్:** కిశోర బాలికలు ప్రతిరోజు పోషకాహారం తీసుకుంటేనే రెట్టింపులు ఆరోగ్యం ఉంటుందని సిడిపిఓ ఉమా శంకరమ్మ పిలుపునిచ్చారు. రాప్తాడు అంగన్వాడిని కేంద్రంలో కిషోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కిషోర బాలికలు అంగన్వాడి కేంద్రాల్లో నేర్పించే ఆరోగ్య సూత్రాలను పాటించి ఆరోగ్యాలను కాపాడు కోవాలని సూచించారు. బాల్యవివాహాలు చేసుకోకుండా నివారించాలన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరత్నమ్మ, రెడ్స్ సంస్థ ప్రతినిధులు భానుజా, జిల్లా బాలల పరిరక్షణ సమితి వెంకట్ కుమార్, మహిళా పోలీస్ షాజియా, అంగన్వాడి టీచర్లు, కార్యకర్తలు, కిషోర్ బాలికలుపాల్గొన్నారు.



## ఘనంగా గానగందర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి వేడుకలు

### ముఖ్య అతిథులుగా హాజరైన మునిసిపల్ చైర్మన్ రమేష్ కుమార్ – డిఎస్పీ మహేష్



**హిందూపురం జూన్ 10 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణం నానెప్ప నగర్‌లో గల కెవిఆర్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం సాయంత్రం గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి వేడుకలు సంగీత విభావరి ఘనంగా జరిగాయి.మంచు మ్యూజిక్ మెలోడీస్ ఆర్కెస్ట్రా వ్యవస్థాపకులు గాజుల శ్రీనివాసులు ఆద్వర్యంలో ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి వేడుకలలో మునిసిపల్ చైర్మన్ రమేష్ కుమార్, డిఎస్పీ మహేష్, సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం , రాజ్యలక్ష్మి నాగరత్న మోహన్ , మార్గదర్శి మాళప్ప ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి బాలు చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరము సాగిన సంగీత విభావరి కార్యక్రమంలో సంగీత కళాకారులందరూ ఎస్పీ బాలసుబ్రమణ్యం పాడిన పాటలను సభికులకు వినిపించారు. డిఎస్పీ కెవి మహేష్ పాడిన పాటకు సభికులు హర్షధ్వనుల మధ్య చప్పట్లు కొట్టారు. అంతకు ముందు మునిసిపల్ చైర్మెన్ రమేష్ మాట్లాడుతూ యస్పీ బాలుసుబ్రమణ్యం నోటినుంచి వూడిపడిన గానామృతం మనకు చిరకాలంగా గుర్తుండి పోయే విధంగా నిలుస్తుందన్నారు. డిఎస్పీ మహేష్ మాట్లాడుతూఎస్పీ బాలుకు అభిమానిగా వుండడం నా అదృష్టం అన్నారు. సింగర్ గాజుల శ్రీనివాసులు యస్పి బాలుని గుర్తు పెట్టుకొని జయంతి వేడుకలు జరుపడం అభినంది స్తున్నామన్నారు. బాలు గారు పాడిన పాటలు రాబోవు తరాలకు అందించాలని సూచించారు. సంగీత విభావరికి సాక్షి మనోహర్, రంగారావు (లక్ష్మివిలాస్)సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉదయ్‌కుమార్,ఉమర్ ఫరుక్, ఎంఈఓ. గంగప్ప, కళాకారుల ఐక్యవేదిక గౌరవాధ్యక్షులు అంజప్ప , ఆర్మీ చలపతి, కేకే శ్రీధర్ , సంగీత కళాకారులు భారతి, గిరిజా, మల్లేష్, నారాయణ,శిన,అభినవ యన్ టి ఆర్ వెంకటేశ్వరరావు పట్టణ ప్రజలు – సంగీత కళా కారులు – సంగీత అభిమానులు, కళా పోషకులు తదితరులు హాజరైయ్యారు.



## బదిలీపై వెళ్తున్న మండల వ్యవసాయ అధికారికి ఘన వీడ్కోలు





**కణేకల్లు జూన్ 10 మనంన్యూస్ :** ఉతస్థాయి అధికారుల ఆదేశాల మేరకు మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రావణ్ కుమార్ కణేకల్లు నుండి కళ్యాణదుర్గంకు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండలం లోని ఫర్టిలైజర్స్ యజమానులు,రైతులు,అభిమానులు పెద్ద ఎత్తున హాజరై మండల వ్యవసాయ అధికారికి పూలమాల,దుశాలువాతో సత్కరించి ఘన వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్ సమర్థవంతంగా పని చేశారు,ఏ ఒక్కరికి ఇబ్బంది కల్గించకుండా విధులలో భాగంగా రైతులకు అందుబాటులో రైతులకు ఎంతో ప్రభుత్వం అందిస్తున్న పథకాలను చేరవేసేందుకు ప్రత్యేక చొరవ చూపే వారిని కొనియాడారు.ఆయన చేసిన సేవలను తాము ఎన్నటికీ మరవలేము. ఎక్కడున్నా మంచి పేరు ప్రఖ్యాతలు పొంది ఇంకా ఉన్నత పదవులు అర్జించాలి. అనంతరం వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ విధి నిర్వహణ సమయంలో సిబ్బందితోపాటు ఫర్టిలైజర్ షాప్ యజమానులకు కొంత ఇబ్బందులు పెట్టించినాతప్పుగా భావించరాదన్నారు. అందరి సహకారంతోనే తాను ఆరెల్లు పాటు దిగ్విజయంగా పనిచేయగలిగానన్నారు. తనకు సహకరించిన సిబ్బందికి ఈసందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపు తునన్నారు. మండలంలోని ఫర్టిలైజర్స్‌యజమానులు,రైతులు, రైతు సేవ కేంద్రాల సిబ్బంది, పాల్గొన్నారు.

## గాస్పల్ హాల్ చర్చిలో రూ. 3 కోట్లు స్వాహా

- సంఘం నుండి ఫిలిప్ విజయ్ కుమార్ లు శాశ్వత బహిష్కరణ
- మీడియా సమావేశంలో వెల్లడించిన ఫాస్ట్ రేట్ కమిటీ



**అనంతపురం, జూన్ 10 మనంన్యూస్ :** వంద సంవత్సరాల చరిత్ర కలిగిన అనంతపురం కోర్టు రోడ్డు గాస్పల్ హాల్ చర్చి సంఘం లో రూ. మూడు కోట్లు స్వాహ జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలను మంగళవారం స్థానిక చర్చిలో ఫాస్ట్ రేట్ కమిటీ వెల్లడించింది. ఈ సందర్భంగా సంఘ పెద్దలు వరప్రసాద్ రెడ్డి, ఆదినారాయణ, హెరాల్డ్ దేవవరం మాట్లాడుతూ.. మా సంఘంలో పెద్దలుగా ఉన్న జిహెచ్ ఫిలిప్, విజయ్ కుమార్ లను ఈ ఏడాది ఫిబ్రవరి 2వ తేదీన పెద్దలుగా అనర్హులుగా ప్రకటించామని, వారు ఆర్థిక లావాదేవీలు సరిగా చూపని కారణంగా డేవిడ్ రాజును, రాజేష్ ను సంఘం నుండి ఆరు నెలలు బహిష్కరించామన్నారు. ఇప్పటికే వారు సరైన లెక్కలు చూపకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తుండడంతో ఫిలిప్ విజయ్ కుమార్ తో పాటు వారి అనుచరులైన డేవిడ్ రాజు రాజేష్ ఎలమందయ్య ప్రభాకర్ సంపత్‌కుమార్‌లనుశాశ్వతంగాబహిష్కరిస్తున్నామనిస్పష్టం చేశారు. అవకతవకలకు పాల్పడిన మొత్తం డబ్బును చర్చికి తిరిగి చెల్లించాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు ప్రసాద్ డాక్టర్ ఐజాక్ అరోరా, టీ. నాగేంద్ర ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ స్టేట్ సెక్రటరీ కాంతి జాన్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

## కాళ్లకుబొబ్బులు అయినా పాదయాత్ర కొనసాగిస్తున్న తలారి రంగయ్య

### ఆర్డిటి పరిరక్షణ పాదయాత్రకు మద్దతు తెలిపిన కుందుర్పి వైకాపా నాయకులు



**కుందుర్పి,జూన్ 10,మనంన్యూస్:** జిల్లా వరప్రదాయని, పేదల బతుకుల్లో వెలుగులు నింపుతున్న ఆర్డిటి స్వచ్ఛంద సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేస్తూ కళ్యాణదుర్గం వైయస్సార్సీపి సమన్వయకర్త తలారి రంగయ్య చేపట్టిన ఆర్డిటి పరిరక్షణ పాదయాత్రకు కుందుర్పి వైకాపా నాయకులు మద్దతు తెలిపారు.తలారి రంగయ్య చేపట్టిన పాదయాత్ర కుందుర్పి మండలం మందలపల్లి గ్రామం నుంచి ప్రారంభమైంది.ఈ సందర్భంగా మండలం లోని మందలపల్లి, కరిగానపల్లి, ఇనుముల దొడ్డి గ్రామలలో కొనసాగుతున్న ఆర్డిటి పరిరక్షణ పాదయాత్రలో తలారి రంగయ్య, మాదినేని ఉమామహేశ్వర నాయుడు పాటు పాదయాత్రలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు కన్వినర్ హనుమంతరాయుడు,ఎంపీపీ కమలా నాగ రాజు, మండల ఉపాధ్యక్షులు భీమప్ప, తాలూకా ఎస్సి సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, కుందుర్పి సర్పంచ్ మారుతేశ్వరి రామమూర్తి,జంబ గుంపల సర్పంచ్ గంగాధర్, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు తదితరులుతమసంపూర్ణమద్దతును తెలియజేశారు.

# అనంతలో 'మయూరి' మహమ్మారి

▪ చెడిపోయిన ఆహార పదార్థాలతో హొటల్ యజమానుల వ్యాపారం ▪ ప్రజల ఆరోగ్యం పై ప్రభావం ▪ ఫుడ్ ఇన్స్పెక్టర్ల పర్యవేక్షణ నామ మాత్రం




**అనంతపురం జూన్ 10 మనం న్యూస్ :** అనంతపురం నగర శివారులోని సిండికేట్ నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న వ్యక్తి గత సోమవారం (09-06-2025) సిండికేట్ నగర్ నుంచి ఐదు కిలోమీటర్లు ప్రయాణించి అనంతపురంఆర్టీసీబస్టాండ్‌కు సమీపంలో గుత్తి రోడ్డులో ఎన్టీఆర్ మార్గ కార్నర్ లో ఉన్న 'మయూరి' హొటల్ లో వడ, సాంబార్ తినడానికి వెళ్లాడు. 55 రూపాయలు చెల్లించి టోకెన్ తీసుకొని ఇవ్వడం సాంబార్ తీసుకున్నాడు. సాంబారు పాచి పోయిన వాసన వస్తున్నట్లు గుర్తించాడు. తినడం పూర్తయిన తర్వాత ఇంటికి వెళ్లిపోయాడు. ఇంటికి వెళ్ళిన కొద్దిసేపటికి విపరీతమైన కడుపు నొప్పి రావడంతో ఇబ్బంది పడ్డాడు. అదే రోజు రాత్రి విరోచనాలతో అనారోగ్యానికి గురయ్యాడు. మయూరి హొటల్ లో చెడిపోయిన సాంబార్ తినడం వల్లనే తన ఆరోగ్యం దెబ్బతినిందని గ్రహించాడు. నగరంలో కొన్ని ప్రముఖ హొటల్లు, టిఫిన్ సెంటర్లుగా గుర్తింపు పొందిన వాటిలో కనీస నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. వీటిని పర్యవేక్షించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. నగరంలోని చాలా హొటల్లు ఆహార పదార్థాలకు తయారీకి నాసిరకం నూనెలు, నాణ్యత లేని సరుకులు వాడి ప్రజల ఆరోగ్యాలతో వ్యాపారం చేసుకుంటున్నారు. రకరకాల పనులతో బిజీగా గడిపే నగర జీవుల జీవన శైలి కూడా హొటల్ నిర్వాహకులకు కలిసొస్తుంది. దీన్ని ఆసరాగా చేసుకుని హొటల్లో యజమానులు సొమ్ము చేసుకుంటున్నారు. మయూరి హొటల్ నిర్వాహకులు ఇదే విధానాన్ని అవలంబిస్తున్నారు. బస్టాండుకు దగ్గరగా ఉండడం, చుట్టూ హాస్పిటల్స్ ఉండడం ఈ హొటల్ యజమానులకు కలిసొచ్చింది. నాణ్యత లేకపోయినా కూడా ప్రజలు సమయానికి ఏదో ఒకటి తినాలని భావించడం మయూరి నిర్వాహకులకు అనుకూలంగా మారింది. మయూరి హొటల్ నిర్వాహకులు చెడిపోయిన ఆహార పదార్థాలను విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ హొటల్లో తిని ప్రజలు రోగాల మహమ్మారి బారిన పడుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

## చెరువుల మరమ్మతులు, పునర్నిర్మాణ పనులు వేగవంతం చేయండి

- అవసరమైన పనులకు వెంటనే అంచనాలు సిద్ధం చేయండి
- జలవనరుల శాఖ అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం
- అనంతపురం క్యాంప్ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే సునీత సమావేశం



**అనంతపురం, జూన్ 10 మనంన్యూస్ ప్రతినిధి :** రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని చెరువుల మరమ్మతులు, పునర్నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జలవనరుల శాఖ అధికారులను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. మంగళవారం అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో రాప్తాడు నియోజక వర్గంలోని అనంతపురం ధర్మవరం డివిజన్లకు సంబంధించిన జలవనరుల శాఖ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ప్రపంచబ్యాంక్ నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, చెరువుల మరమ్మతులు, పునర్నిర్మాణం, పునరుద్ధరణ కోసం అంచనాలు తయారు చేయడం వంటి వాటి గురించి చర్చించారు. ఈ సందర్భంగా చెరువుల పరిస్థితి గురించి అధికారులు ఎమ్మెల్యే సునీతకు వివరించారు. పేరూరు ప్రాజెక్ట్ అభివృద్ధిలో భాగంగా గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో మంజూరైన 22కోట్ల జైకా నిధుల వినియోగం, వివరాలు, బ్యాలెన్స్ 6కోట్ల నిధులు వినియోగం గురించి కూడా చర్చించారు. పేరూరు ప్రాజెక్ట్ గేట్ల మరమ్మత్తులకోసం మంజూరైన రు. 1.21 కోట్ల నిధులు ఎంతవరకు వినియోగించారని ఆమె ఆరా తీశారు. భారీ వర్షాలకు తెగిన కనగానపల్లి చెరువు నిర్మాణం, జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు డ్యాంకు సాగునీరు అందించే పరిటాల రవీంద్ర సాగునీటి కాలువ, దుబ్బార్లపల్లి దగ్గర నుంచి నసనకోట చెరువుకు నీళ్లు ఇవ్వడానికి కాలువ త్రవ్వకం కోసం సర్వే నివేదిక వంటి వాటిపై కూడా ఎమ్మెల్యే ఆరా తీశారు. రామగిరి, కనగానపల్లి, రాప్తాడు మండలాలలో ప్రవహించే పండమేరు వాగుపై నెమలివరం దగ్గర, అవసరం ఉన్నచోట చెక్ డ్యాం లు నిర్మాణం గురించి ప్రతిపాదనలు సిద్ధంచేయాలనిఆదేశించారు.నడిమి వంక పరిధిలో రక్షణ గోడ నిర్మాణం గురించి చర్చిం చారు. రాప్తాడు నియోజకవర్గంలోని 32 చిన్న నీటిపారుదల చెరువులమరమ్మతులు,పునర్నిర్మానం, పునరుద్ధరణ కోసం ఆర్.ఆర్.ఆర్. స్కీమ్ కింద 19 కోట్లతో అంచనాలు పంపామని అధికారులు వివరిం చారు.రు. 7.50కోట్లఏపీ ఐఏటీపీ నిధుల నుంచి మంజూరైన గొందిరెడ్డిపల్లి,బొమ్మేపర్తి, కందుకూరు, మదిగుబ్బ, బి.యాలేరుచెరువుల మరమ్మతులు గురించి చర్చించారు. వర్షాకాలం నేపథ్యంలో చెరువుల పటిష్టత గురించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలన్నారు. అవసరమైనవాటికిఅంచనాలు సిద్ధం చేస్తే.. సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి పనులు చేపట్టేలా చేస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు...

## పదవ తరగతి సైనింగ్ స్టార్స్‌లో ప్రభుత్వ విద్యార్థులకు అన్యాయం : చంద్రశేఖర్ యాదవ్



- అధికారుల మీద పని ఒత్తిడినే కారణం
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను పరిగణలోకి తీసుకోలేని విద్యాధికారులు
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులపై నిర్లక్ష్యం వహించిన వారి మీద చర్యలు శూన్యం
- కార్పొరేట్ ప్రైవేట్ విద్యను ప్రోత్సహించి ప్రభుత్వ విద్యకు తూట్లు పొడిచిన కూటమి ప్రభుత్వం

**అనంతపురం,జూన్ 10 మనంన్యూస్ప్రతినిధి :** పదవ తరగతి విద్యార్థులు ఎవరైతే అధిక మార్కులు సాధించి ఉంటారో వారికి ప్రతిష్టాత్మకంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లా స్థాయిలో షైనింగ్ స్టార్ 2025 అన్న పేరుతో ప్రోత్సాహకాలు కార్యక్రమానికి ప్రభుత్వ విద్యార్థులపై నిర్లక్ష్యం చూపడం దేనికి సంకేతం అని కూటమి ప్రభుత్వంపై వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ మండిపడ్డారు, ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎవరైతే ప్రభుత్వ రెసిడెన్షియల్ హాస్టల్స్, కేజీబీవీ, గురుకుల,మోడల్ స్కూల్స్, మున్సిపల్,జడ్పీ హై స్కూల్స్ యందు ఉంటూ మంచి మార్కులు సాధించారో వారికి మాత్రమే జగనన్న ఆణిముత్యాలు అనే పేరుతో ప్రోత్సాహకాలు అందించి ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేశారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ విద్యని కాకుండా ప్రైవేటు విద్యను కూడా ఇందులోకి మిళితం చేసి కూటమి ప్రభుత్వం ప్రైవేటు విద్యను ప్రోత్సహిస్తూ అనేకమంది ప్రభుత్వ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేయక ప్రైవేటు వారికే ఎక్కువ స్థాయిలో ప్రోత్సాహకాలు అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వం మూట కట్టుకున్నదని ఎవరైతే ప్రభుత్వ విద్యని అభ్యసించినారో వారిని చిన్నచూపు చూస్తూ ఉన్నటువంటి కూటమి ప్రభుత్వాన్ని వారి విద్యా వ్యవస్థ తీరును వైయస్సార్ విద్యార్థి విభాగంగా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఎక్కువ మందికి అవకాశం కల్పించకపోవడం చాలా దురదృష్టం అన్నారు 184 మందిని ఎంపిక చేస్తే వారిలో ఎక్కువ శాతం విద్యార్థులు కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలకు సంబంధించిన వారే ఉన్నారని తెలిపారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రైవేటు విద్యను ప్రోత్సహించకుండాప్రభుత్వవిద్యను ప్రోత్స హించాలని కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు

## ఆర్డిటిని కాపాడుకోవడానికి కృషి చేయండి

ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌కు బహుజన లాయర్స్ ఫోరం వినతి



**అనంతపురం జూన్ 10 మనం న్యూస్ :** బహుజన్ లాయర్స్ ఫోరం ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 8 గంటలకు ఆంధ్ర ప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ని కలిసి ఆర్డిటిని కాపాడుకుందాం పోయినట్లు ఆ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు అడ్వకేట్ బాణాసి నారాయణప్ప తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ఆర్డిటి సేవలు కొనసాగే విధంగా చూడాలని మంత్రిని కోరినట్లు చెప్పారు. ఈ జిల్లాలో ఆర్డిటి చేసిన సేవలు గురించి మంత్రికి తెలియజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో బహుజన్ లాయర్స్ ఫోరం అధ్యక్షులు సి మహేశ్వరి, న్యాయవాదులు సాయి, వెంకటేశులు, పార్వతి కలిసి ఎఫ్‌సిఆర్ఏని వెంటనే రెన్యువల్ చేయాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ కు వినతిపత్రం అందజేశారు.

## నేడు అనంతకు రానున్న మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ



**అనంతపురం, జూన్ 10 మనంన్యూస్ ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అనంతపురం జిల్లాలో రెండు రోజుల పర్యటనకు విచ్చేస్తున్నట్లు ఐసీడీఎస్ పీడీ నాగమణి మంగళవారం తెలిపారు. బుధ, గురువారాల్లో ఆమె అనంతపురం జిల్లాలో పర్యటించ నున్నట్లు ఆమె వివరించారు. బుధవారం రాత్రి 7.30 గంటలకు అనంత పురం ఆర్.అండ్.బీ అతిథి గృహానికి మహిళా కమిషన్ ఛైర్పర్సన్ చేరుకుం టారు. 8 గంటల నుంచి అక్కడే విశ్రాంతి తీసుకుంటారు. గురువారం ఉదయం 9 గంటలకు ఆర్.అండ్.బీ అతిథి గృహంలో ప్రెస్ మీట్ నిర్వహిస్తారు. 10 గంటలకు స్థానిక ప్రభుత్వాస్పత్రి ఆవరణలోని సఖి సెంటర్ ను సందర్శిస్తారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న మైనర్ బాలికను పరామర్శిస్తారు.అలాగే దారుణ హత్యకు గురైన ఇంటర్ విద్యార్థిని తన్మయి కుటుంబాన్ని పరామర్శిస్తారు.11 గంటలకు ఆమె తల్లిదండ్రులను కలసి పరామర్శిస్తారని ఐసీడీఎస్ పీడీ నాగమణి తెలిపారు. తిరిగి మధ్యాహ్నం 12 గంటలకు ఆర్. అండ్. బి అతిథి గృహానికి చేరుకుం టారన్నారు.. 12.30 గంటలకు భోజనం చేసి, 2 గంటలకు కడప జిల్లా ప్రొద్దుటూరుకు రోడ్డు మార్గంలో బయలుదేరి వెళ్తారని పీడీ వెల్లడించారు.

## వ్యవసాయ శాఖ అధికారిగా రానున్న నాగరాజ్

**అగళి,జూన్ 10 మనంన్యూస్ :** అగలి మండల వ్యవసాయ శాఖ అధికారిగా త్వరలోనే చిత్తూరు జిల్లాలో పనిచేస్తున్న నాగరాజు బదిలీ పై వస్తున్నట్లు విశ్వసనీయసమాచారంఇక్కడపనిచేస్తున్న ఎంఏవో శేఖర్ నాయక్ కనగానపల్లి మండలానికిబదిలీఅయ్యారుఆయనస్థానంలోనాగరాజు వస్తున్నట్లు సమాచారం

## సత్యసాయి జిల్లాకు సి.ఎస్.ఆర్ నిధులు మంజూరు చేయండి

– కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామిని కోరిన ఎంపీ పార్థసారథి

**అనంతపురం జూన్ 10 మనంన్యూస్ ప్రతినిధి :** తన పార్లమెంట్ నియోజకవర్గానికి సి.ఎస్.ఆర్. నిధులు మంజూరు చేయాలని కేంద్ర భారీ పరిశ్రమలు ప్రభుత్వ రంగ సంస్థల శాఖామంత్రి హెచ్. డి. కుమారస్వామిని హిందూపూర్ ఎంపీ బి. కె. పార్థసారధి కోరారు. మంగళవారం ఆయన ఢిల్లీలో కేంద్ర మంత్రి కుమారస్వామిని ఆయన ఛాంబర్ లో కలిసారు. హిందూపురం పార్లమెంట్ పరిధిలో సి.ఎస్.ఆర్ నిధులను మంజూరు చేయవలసిందిగా కోరుతూ వినతి పత్రాన్ని అందజేసారు.



# పుట్టపర్తి అభివృద్ధి కోసం మనమంతా కలసి కట్టుగా పనిచేద్దాం...



**పుట్టపర్తి జూన్ 10 మనం న్యూస్ :** పుట్టపర్తి పట్టణాభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే పల్లె సింధురా రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులకు ,ప్రభుత్వ మున్సిపల్ అధికారులకు సూచించారు. పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఓబులపతి అధ్యక్షతన మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత మున్సిపల్ సమావేశాల్లో ప్రజల సమస్యలపై చర్చించిన అంశాలు పరిష్కారం కానప్పుడు ఈ సమావేశాలు ఎందుకని ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించారు. ప్రజలకు ఉపయోగపడని సమావేశాలు పెట్టీ కాలాన్ని వృధా చేయడం మంచిది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పొందుపరిచిన అజెండా అంశాలు తమకు తెలియకుండా పెట్టడం మంచిది కాదని పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేయడంతో ఈ విషయంపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పందించి స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియకుండా అజెండా పెట్టడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. పాలకవర్గం మెజార్టీ సభ్యుల అంగీకారం ప్రకారం కౌన్సిల్ సమావేశాన్ని రద్దు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు మందకోడిగా సాగుతూ ఉండడాన్ని ఎమ్మెల్యే తప్పు పట్టారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో పాటు మున్సిపల్ పాలకవర్గం తీవ్ర అలసత్వం వల్ల పుట్టపర్తి అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతోందని తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని భావించామన్నారు. ఈ పాలకవర్గ అలసత్వంతో పాటు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధి జరగడం లేదని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. ఇప్పటికైనా పాలకవర్గ సభ్యులు మున్సిపల్ అధికారులు కలిసికట్టుగా పనిచేయాల్సిన బాధ్యత ఉందని సూచించారు. బాబా జయంతి వేడుకలకు సరైన ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి పనులు తదితర పనుల ఆమోదం కోసం ప్రణాళికలు సిద్ధం చేసి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ముందుకు వెళ్లాలని మున్సిపల్ అధికారులకు , పాలకవర్గానికి సూచించారు. ఇకపై పుట్టపర్తిలోని ఆయా వార్డుల సమస్యలపై స్థానిక ప్రజాప్రతినిధుల ఆమోదంతోనే అభివృద్ధి పనులు అజెండాలో చేర్చాలని తెలిపారు. గత మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో చర్చించిన అంశాలు ఇప్పటివరకు పరిష్కారం కాకపోవడంపై మున్సిపల్ ఇంజనీర్ స్వాతి ఇతర అధికారులపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవి తిరిగి పునరావతమైతే సహించే ప్రసక్తే లేదని హెచ్చ రించారు. ఎక్కడ చూసినా అపరిశుభ్రంగా ఉన్నాయని వీటి పనితీరు మెరుగు పరచాల్సిన బాధ్యత మున్సిపల్ కార్మికులపై ఉందన్నారు. వీటిపై పర్యవేక్షణ లోపించడం వల్ల పారిశుధ్యం పనులు సక్రమంగా అమలు కావడంలేదని ఇందుకు శానిటరీ ఇన్స్పెక్టర్ శివయ్య బాధ్యత వహించాలని పేర్కొన్నారు. పుట్టపర్తి శానిటరీ ఇన్స్పెక్టర్ పనితీరుపై ఎమ్మెల్యే తీవ్రంగా మందలించారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో ప్రధాన రోడ్లతో పాటు పుట్టపర్తి నగరానికి వచ్చే రహదారులన్నీ గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. పుట్టపర్తి పడమర గేటు వైపు రహదారి వెంటనే మరమ్మతులు చేసేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పనులు జరిగేలా చూడాలని ఎమ్మెల్యే కమిషనర్ కు ఆదేశించారు.



- ప్రజలకు ఉపయోగం లేని సమావేశాలు పెట్టడం ఎందుకు.....?
- అర్ధాంతరంగా కౌన్సిల్ సమావేశం రద్దు....పుట్టపర్తి మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర క్లాస్
- సత్యసాయి బాబా 100వ జయంతిని అంగరంగ వైభవంగా నిర్వహిద్దాం
- వాటికి ప్రత్యేక ప్రణాళిక తయారు చేయండి
- స్థానిక ప్రజా ప్రతినిధుల ఆమోదంతోనే పనులు ఆమోదం తప్పనిసరి
- సమస్యలు పునరావృతం అయితే సహించను...మున్సిపల్ కార్మికుల పనితీరును మెరుగుపరచాలని ఆదేశం
- శానిటరీ ఇన్స్పెక్టర్ శివయ్య పనితీరు సక్రమంగా లేదని హెచ్చరించిన ఎమ్మెల్యే
- పుట్టపర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధికారులపై ఎమ్మెల్యే పల్లె సింధూర ఆగ్రహం
- పుట్టపర్తి అభివృద్ధికి 1 కోటి రూపాయలు నిధులు ఇచ్చిన జాయ్ లూకాస్ జ్యూవెలరీ కంపెనీ ప్రతినిధులకు ప్రజల తరపున ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు

అదేవిధంగా ప్రధాన రహదారులతో పాటు కాలనీలో వీధిలైట్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పుట్టపర్తి రహదారుల్లో ఉన్న డివైడర్లకు రంగులు వేయించాలని తెలిపారు. పుట్టపర్తి లో పారిశుధ్యం సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు. చిత్రావతి నది పరివాహక ప్రాంతంలో సుందరీకరణ పనులు ఆ ప్రాంతంలోని రహ దారుల పనుల మరమ్మతులు చేపట్టి



పుట్టపర్తిని సుందరి కరణ పట్టణంగా తీర్చిదిద్దాలని సూచించారు. చిత్రావతి రోడ్డు హారతి ఘాట్, కర్ణాటక నాగేపల్లి బ్రిడ్జ్ సమీపంలో ఇంకా గుర్తించిన ప్రాంతాల్లో మరుగుదొడ్లు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులకు సూచించారు. కొన్నిచోట్లమరుగుదొడ్లు అందుబాటులో ఉన్నప్పటికీ వాటికి తాళం వేసి నిరుపయోగంగా ఉంచడాన్ని ఆ శాఖ అధికారులను తీవ్రంగా మందలించారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులు పోయిందని తెలిపారు. బాబా వేడుకలు మరో నాలుగు మాసాలలో ఉన్నాయని పుట్టపర్తికి దేశ విదేశాల నుంచి సుమారు 10 లక్షల మందికి పైగా బాబా భక్తులు పుట్టపర్తికి విచ్చేస్తారని తెలిపారు. ఆ జనాభా కు సరిపోయే విధంగా మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత పుట్టపర్తి మున్సిపల్ యంత్రాంగంపై ఉందన్నారు. సత్య సాయి బాబా 100 వ జయంతోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పుట్టపర్తి అభివృద్ధి కోసం రూ.105 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్కి ,జిల్లా కలెక్టర్ చేతన్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా బాబా శత జయంతి ఉత్సవాలకు స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో వారి సూచన మేరకు అభివృద్ధి పనులు చేపట్టే విధంగా అధికారులు ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, టిడిపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రత్నప చౌదరి , లక్ష్మీపతి ,కౌన్సిలర్లు వెంకట రమణ ,నాగమణి ,జయప్ప , టిడిపి కౌన్సిలర్లు పాలకవర్గ సభ్యులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో బాలయ్య జన్మదిన వేడుకలతో పాటు...సామకోటి జన్మదిన వేడుకలు



**పుట్టపర్తి జూన్ 10 మనం న్యూస్ :** హిందూపురం ఎమ్మెల్యే, స్వర్గీయ నందమూరి తారక రామారావు కుమారుడు మరియు బసవ తారకం హాస్పిటల్ చైర్మన్ నందమూరి బాలకృష్ణ జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో పుట్టపర్తిలో కేక్ కట్ చేసి, బాణా సంచాలు కాల్చి, సంబరాలు నిర్వహించారు. అలాగే సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ 45వ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా పుట్టపర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగాసామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ బాలకృష్ణ జన్మదినం సందర్భంగా నా జన్మదినం ఈరోజే కావడం చాలా అదృష్టమని భావిస్తున్నానని, వారి ఆశయాలను కొనసాగే విధంగా నాకు కూడా చేయాలని ఆలోచనతో ముందుకు వెళ్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకుడు శ్రీరాములు, రాజప్ప, ఆంజనేయులు, బేకరీ నాయుడు, రమణ, పోతన్న, పాపారెడ్డి, సాయి, జనార్ధన్, నాగరాజు, నారాయణప్ప తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## ముగిసిన కిషోరి వికాసం

– చదువుకుంటే ఉన్నత శిఖరాలు అవరోధించవచ్చు

– టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున



**బెలుగుప్ప జూన్ 10 మనం న్యూస్ :** బెలుగుప్ప మండలంలో కిషోరి వికా సం సమ్మర్ క్యాంపెయిన్ మంగళవారం ముగిసాయి, కార్యక్రమంలో భాగంగా బెలుగుప్ప స్థానిక పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ సాలిబాయి, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఐసిడిసి సూపర్వైజర్ సురేఖ, మహిళా పోలీసులు వహీదా, భాగ్యాలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొని కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా టిడిపి కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ చదువుకుంటే ఎన్నో ఉన్నతమైన శిఖరాలను అందుకుంటారని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సమ్మర్ క్యాంపెయిన్ గ్రామలలో కిషోరి బాలికల సాధికారత కొరకు రూపొందించబడిందని, విద్య యొక్క ప్రాముఖ్యత, ఋతుస్రావ ఆరోగ్యం మరియు వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, ఉన్నత విద్య మరియు కెరీర్ మార్గదర్శనం, బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రబావాలు, సైబర్ భద్రత, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవల వినియోగం, స్వీయ రక్షణ, ఆర్థిక నిర్వహణ, నాయకత్వం మరియు నిర్ణయాధికారం, లింగ వివక్ష, పునరుత్పత్తి ఆరోగ్యం, శారీరక వ్యాయామం, యోగా వంటి పలు అంశాలపై వారికి వేసవి సెలవులలో అంగన్వాడి లేక సచివాలయ కేంద్ర పరిధిలో షెడ్యూల్ ప్రకారం శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన క్యాలెండర్ ప్రకారం నిర్దేశిత బోధన ఆయా అంశాల మీద సంబంధిత రిసోర్స్ పర్సన్ ద్వారా అవగాహనా తరగతులునిర్వహించామన్నారు. కిషోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ను మే 2వ తేది నుండి జూన్ 10, తేదీ వరకు విజయవంతంగా నిర్వహించామన్నారు ఈ కార్యక్రమంలో బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## శానిటేషన్ వర్కర్ల బకాయి వేతనాలు చెల్లించాలంటూ కార్మికుల ధర్నా

వెంటనే చెల్లించకుంటే ఆందోళనలు ఉదృతం - ఏ.పి. మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాజారెడ్డి



**అనంతపురం జూన్ 10 మనంన్యూస్ ప్రతినిధి:** మెడికల్ కళాశాలలో పనిచేసే శానిటేషన్ కార్మికులకు బకాయి ఉన్న మూడు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాజారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఏపీ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు వారి కార్యాలయంలో పనులు బహిష్కరించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ కార్మికులకు నెలల తరబడి వేతనాలు చెల్లించకుంటే వారి కుటుంబాలు ఏ విధంగా బతకాలన్నారు. చాలీ చాలని వేతనాలతో బతుకీడుస్తుంటే నెలల తరబడి వేతనాలు రాకుంటే వారి పరిస్థితి ఏ విదంగా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు. సంబంధిత అధికారులు ఏ మాత్రం పట్టించు కోవడం లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ఉద్యోగులకు వేతనం వేస్తున్నారు కానీ మెడికల్ కాలేజీలో 10 రోజులైన వేతనాలు వేయడం లేదన్నారు. అనేక మార్లు అధికారులు,ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్ళినప్పటికీ ఫలితం లేదన్నారు. ఈ.పి.ఎఫ్ సొమ్ము కట్టాల్సిన దాని కంటే చాలా తక్కువ కడుతున్నారన్నారు. ఈ.పి.ఎఫ్.లో జరిగిన అవకతవకల్లో కాంట్రాక్టర్,అధికారులు పాత్ర ఉందని ఆయన ఆరోపించారు. ఈ.ఎస్.ఐ. సమస్యలు ఏళ్ళ తరబడి పరిష్కారానికి నోచుకోక కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బకాయి ఉన్న వేతనాలు వెంటనే వారి బ్యాంకు ఖాతాల్లో వేయాలని లేని పక్షంలో ఆందోళనలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, మెడికల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, నాయకులు శోభా, ప్రశాంత్,పామీదా, లక్ష్మిదేవి,నారప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా...అంగన్వాడీ పిలుస్తోంది



**గోరంట్ల జూన్ 10 మనం న్యూస్ :** గోరంట్ల మండలంలోని ఊరూరా అంగ్ న్వాడీ పిలుస్తోంది కార్యక్రమం కొనసాగుతోంది. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం నుంచి మొదలైన కార్యక్రమం ఊరూరా, వీధి వీధిలోనూ కొనసాగుతోంది. ఐసీడీఎస్ సూపర్ వైజర్ కొండసాని రజిత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చురుగ్గా సాగుతోంది. చిన్నారుల వికాసం అంగన్వాడీల్లోనే సాధ్యమని, ఈ విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించి, వారిని వెంటనే అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి, వారి ఉజ్వల భవితకు దోహదపడాలని ఆమె పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా బూదిలి, పాలసముద్రం సెక్టార్లలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో మంగళవారం ర్యాలీలు నిర్వహించారు. అంగన్వాడీ చిన్నారులు, తల్లులు, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో లభించే సేవల గురించి వివరించారు.

## యధావిధిగా ఆధార్ నమోదు కేంద్రం కొనసాగింపు



**కుందుర్పి,జూన్ 10,మనంన్యూస్ :** మండలంలో గత కొద్దీ రోజులు నుండి ఆధార్ కార్డు సేవలు సచివాలయాల్లో నిలిచిపోయాయి. దీంతో మండలంలోని ప్రజలకు ఆధార్ కార్డు పట్ల సేవలు అందిస్తారో లేదో అపోహ నెలకొంది. కొంతమంది ప్రజలు అయితే తమ చంటి బిడ్డలతో కర్ణాటక ప్రాంతాలకు వెళ్లి ఆధార్ కార్డు నమోదు చేసుకున్నారు. మండలంలో ఆధార్ నమోదు కొరకు ప్రజలుపడుతున్నకష్టాలను గమనించిన ఎంపీడీవో లక్ష్మీ శంకర్ మంగళవారం నిజవల్లి గ్రామ సచివాలయాన్ని తనఖీ నిర్వహించి,ఆధార్ కేంద్రం నిర్వహించే సిబ్బందిసెలవుపై వెళ్ళినప్పటికి మరలా సెలవులు రద్దు చేసి సచివాలయానికి సిబ్బంది ని పిలిపించి ఆధార్ నమోదు కేంద్రాన్ని దగ్గర ఉండి ఆధార్ నమోదు కేంద్రాన్నిప్రారం భించారు.ఆధార్ సేవలు కొనసాగించినందుకు ఎంపీడీవోకు, ఆధార్ నమోదు చేసి సిబ్బందికి మండల ప్రజల కృతజ్ఞతలు తెలియజేశారు.

## యోగా పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 10 మనం న్యూస్** : యోగా పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం నగరంలోని అశోక్ నగర్‌లో ఉన్న ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న జిల్లాస్థాయి యోగా కాంపిటీషన్స్ ని జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న జిల్లాస్థాయి యోగా కాంపిటీషన్స్ షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ప్రతిరోజు జిల్లా స్థాయిలో యోగా కాంపిటీషన్స్ నిర్వహించడం జరుగుతోందన్నారు. యోగా ఆసనాలు, యోగా ఎస్సే, పోస్టర్లు, యోగా పెయింటింగ్, క్విజ్, గ్రూప్ యోగా, ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం, సాంగ్, తదితర విభాగాలలో యోగాపై కాంపిటీషన్స్ నిర్వహిస్తున్నామని, ఇందులో జూనియర్, యువత, సీనియర్స్ ప్రతి ఒక్కరూ పాల్గొనవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## మీ ఇంట్లో కూడా మహిళా ఉందనే విషయాన్ని గ్రహించండి



- మహిళలను కించపరిచే వ్యాఖ్యలు సరికాదు
- రాజధాని మహిళలను కించపర్చిన వైసిపికి చెందిన వ్యక్తులను ,సాక్షి ప్రతినిధులను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి
- సాక్షి పత్రిక, టీవీ చానల్ ప్రసారాలను నిలిపేయాలని పుట్టపర్తిలో మహిళలు ర్యాలీ
- మద్దతు తెలిపిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి జూన్ 10 మనం న్యూస్ :** అమరావతి రాజధాని మహిళలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వైసిపి నేతలకు సూచించారు. ప్రతి ఇంట్లో మహిళను ఏ విధంగా గౌరవిస్తామో ఆదే విధంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళను తమ ఇంటి ఆడ బిడ్డలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అమరావతి మహిళలను కించపరిచే విధంగా వేశ్యల రాజధాని అని సాక్షి పత్రిక, టీవీ చానల్ ప్రసారాల్లో కోట్లాది ప్రజలను అవమాన పరిచేలా వ్యాఖ్యలు చేసిన సాక్షి ప్రతినిధులు ,వాటిని ప్రోత్సహించిన సాక్షి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పుట్టపర్తి మున్సిపాలిటీలో వందలాది మంది మహిళలు ,టీడీపీ అనుబంధ సంఘాల మహిళా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ర్యాలీ చేస్తున్న మహిళలకు మద్దతు తెలిపారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, హిందూ మహిళలను కించపరిచే విధంగా వేశ్యల రాజధాని అని సాక్షి లో వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. జగన్ సతీమణి భారతి గారు కూడా ఒక మహిళా అదే ప్రాంతంలో నివాసం ఉన్నారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని వైసిపి నేతలకు సూచించారు. మహిళలను ప్రతి ఒకరు గౌరవించుకోవాల్సిన బాధ్యతమనందరిపైఉందన్నారు.ఏపార్టీలో మహిళలు ఉన్నా వారిని గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన ఇంట్లో కూడా మహిళలు , అడ బిడ్డలు ఉన్నారు అనే విషయాన్ని ప్రతి మనిషి గుర్తు పెట్టుకోవాలి. నోరు ఉందని మహిళలను కించపరిచే విధంగా మాట్లాడటం మంచిది కాదని హితవు పలికారు. మహిళలపై కించపరిచే విధంగా వ్యాఖ్యలు సాక్షి ప్రతినిధులు,



యాజమాన్యాలపైచర్యలుతీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.మహిళలనుకించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన వారిపైన ,సాక్షి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు మహిళలు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు పద్మ, అయిషా, భాగ్య, ఆశ, మాబు, ప్రతిభ, సాయి లీల, జ్యోతి, స్నేహలత, లక్ష్మీ కుమారి, రాధమ్మ, బుక్క పట్నంమాజీ సర్పంచ్ యశోదమ్మ, జిల్లా మండలం మహిళా నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు,

## ధర్మవరంలో కదం తొక్కిన మహిళలు..భారీ ర్యాలీ

### కొమ్మినేని, కృష్ణంరాజుల దిష్టి బొమ్మలు దగ్ధం



**ధర్మవరం జూన్ 10 మనం న్యూస్** : మహిళల వ్యక్తిత్వ హననంపై మీడియా డిబేట్ లో మాట్లాడడం దుర్మార్గమని,తక్షణమే సాక్షి మీడియాను ప్రెస్ కౌన్సిల్ నుండి బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మహిళలు కదం తొక్కారు.భారీ ర్యాలీ నిర్వహించారు.గత కొన్ని ఏళ్లుగా సాక్షి మీడియాలో అమరావతి రైతులు, మహిళలపై విషం చిమ్ముతున్నారని, ముఖ్యంగా అమరావతికి పెట్టుబడులు రాకుండా కుట్రలు పన్నుతున్నారని మహిళా నాయకురాళ్లు ఆరోపించారు. తక్షణమే రాష్ట్రంలో ఉన్న మహిళలకు సాక్షి యాజమాన్యం బహిరంగ క్షమాపణ చెప్పి తీరాలని డిమాండ్ చేశారు.. గత కొన్ని ఏళ్లుగా సాక్షి మీడియా, పత్రికా యాజమాన్యం అమరావతి రైతులు, అమరావతి మహిళలపై విషం చిమ్ముతున్నారని ఆరోపించారు.ధర్మవరం పట్టణంకు చెందిన మహిళలు గాంధీనగర్ సర్కిల్ నుండి కళాజ్యోతి వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో సాక్షి పత్రిక,మీడియాకు వ్యతిరేక నినాదాలు చేశారు.రాష్ట్రంలో ఉన్న మహిళలం దరికీ క్షమాపణ చెప్పాలన్న నినా దాలతో మహిళలు ముందుకు కదిలారు. ఈసంద ర్భంగా మహిళ నాయకురాళ్లు మాట్లాడుతూ మహిళల వ్యక్తిత్వ హననంపై సాక్షి టీవీడిబేట్‌లోచర్చించడం దుర్మార్గమైన చర్య యని పేర్కొన్నారు. ఇటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవా లని మహి ళలు డిమాండ్ చేశారు. అదేవిధంగా అమరావతిని ప్రపంచంలోనే ఉత్తమ రాజధానిగా నిర్మించాలని చంద్రబాబు నాయుడు సంకల్పించిన తర్వాత ఇక్కడికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్న తరుణంలో అమరావతికి పెట్టుబడులు రాకుండా సాక్షి మీడియా ద్వారా రకరకాలుగా అమరావతిపై జగన్ అండ్ కో విషం చిమ్ముతోందని ఆరోపిం చారు.ఈ సందర్భంగా, సాక్షి డిబేట్లో మహిళలను కించపరిచినకొమ్మినేనిశ్రీనివాసరావు,కృష్ణం రాజుల తో కూడిన దిష్టిబొమ్మలను కళాజ్యోతి సర్కిల్లో పెట్రోలు పోసి దహనం చేశారు. అదే విధంగా సాక్షి పత్రికా ప్రతులనుసైతం అందులో వేసి వ్యతిరేక నినాదాలు చేశారు. మహిళలను కించపరిచిన సాక్షి మీడియా యాజమాన్యంకు వ్యతిరేక నినాదాలు చేశారు.



## ఘనంగా పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

**గోరంట్ల జూన్ 10 మనం న్యూస్** : పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలువురు రాజకీయ నాయకులు సినీ కళాకారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బాలయ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. టీడీపీ నేతలు, బాలయ్య అభిమానులు పండుగలా ఆయన జన్మదిన వేడుకలను చేసుకుంటున్నారు. కేకులు కట్ చేసి బాలకృష్ణకి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. రోడ్డు షోలు నిర్వహించి బాలయ్యపై అభిమానం చాటుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే గోరంట్ల పట్టణంలోని రామ శంకరయ్య కాలనీలో ఉండు రామకృష్ణ థియేటర్ ఆవరణలో హిందూ పురం ఎమ్మెల్యే నందమూరి నటసింహం పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ 65వ జన్మదిన వేడుకలు గోరంట్ల యన్



బి కేఅభిమానుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జై బాలయ్య అంటూ బాలయ్య కు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .ఒకపక్క హీరోగా సినిమా రంగానికి సేవలందిస్తూ.. మరోపక్క బసవతారకం రెండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా ఎంతో మందికి ప్రాణదానం చేస్తూ..మరో పక్క రాజకీయాల్లో తన తండ్రి వారసత్వాన్ని నిల బెడుతూ ప్రజలకు సేవ చేస్తూ...హిందూ పురంలో ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ కొట్టిన బాలయ్య మా అభిమాన సినీ కథా నాయకుడు నందమూరి బాల కృష్ణ కు మరొక్కసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామని,ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో అభిమానులు ఈ కార్యక్రమంలో బాలకృష్ణ అభిమానులు, మల్లికార్జున గౌడ్, శెట్టి కృష్ణ మూర్తి, హరి యన్ బి కే ఎస్వి నారాయణ, మని శేఖర్ రెడ్డి, టీ స్టాల్ రమణ, త్యాగరాజు, ఆదినారాయణ చౌదరి, మోహన్ బాబు, సుభహాన్, తిప్పరాజు పల్లి రాజు, ఈశ్వర, మాజీ డీలర్ శ్రీనివాసులు, ఎల్ ఎన్ నారాయణస్వామి, రమేష్, రెడ్డిచెరువు కట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ధర్మవరంలో యోగాంధ్ర కార్యక్రమం

### ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

**ధర్మవరం జూన్ 10 మనంన్యూస్** : పట్టణంలోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానంలో బుధవారం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు తరలి రావాలన్నారు. ఇందుకోసం గట్టి చర్యలు చేపట్టాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. ఈ రాత్రిలోపే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అన్ని వసతులు ఉండే విధంగా శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చేతన్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, వివిధ ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారన్నారు. ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా తాగునీటి వసతి, మెడికల్, అన్ని వసతులు సక్రమంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, తాసిల్దార్ నటరాజ్, ఎంపీడీవో సాయి మనోహర్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మండలం నుండి 7 మంది షైనింగ్ స్టార్స్ కు ఎంపిక

**బొమ్మనహాల్ జూన్10 మనంన్యూస్** : మండలం నుండి ఏడు మంది విద్యార్థులు షైనింగ్ స్టార్స్ కు ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2024 - 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి లో 500 కు పైగా అత్యుత్తమ మార్కులు పొందినటువంటి ఏడు మందికి విద్యార్థులను ప్రభుత్వం రైజింగ్ స్టార్స్ గా గుర్తించినట్లు మండల విద్యాశాఖ అధికారులు వీరన్న,మల్లికార్జునలు పేర్కొన్నారు. ప్రభుత్వంషైనింగ్‌స్టార్స్‌గా ఎంపికైనటువంటి పాఠశాల విద్యార్థులకు ఒక్కొక్కరికి 20వేల రూపాయల ఆర్థిక బహుమతి, ప్రశంసా పత్రము ,మెడలను అనంతపురం జిల్లా కేంద్రం నందు కలెక్టర్ అందజేశారు. విద్యార్థులకుస్థానికమండల విద్యా కార్యాలయం నందు మండల విద్యాధికారులు,కార్యాలసిబ్బందివారికిశుభాకాంక్షలుతెలియజేశారు. అదేవిధంగా అత్యధిక మార్కులు వచ్చేందుకు కృషి చేసినటువంటి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యా యులకు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు మరింత బాగా చదువుకొని ఉన్నత చదువులను అభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగాలని మండల విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు సూచించారు. రాబోవు తరానికి మీరు ఆదర్శం కావాలని అన్నారు.



# గ్లైఫోసేట్ - జీవవిధ్వంసక విషం

### గడ్డినే కాదు జీవులను చంపే విషపు రసాయనం - వ్యవసాయ విప్లవంలో జీవ హంతకుడిగా రూపాంతరం చెందిన గడ్డి మందు



**గార్లదిన్నె జూన్ 10 మనం న్యూస్** :
భూమిలో జీవానికి భూమిపై మానవాళికి పెనుముప్పుగా మారిన ఈ గడ్డి మందును పూర్తిగా నిషేధించని వ్యవస్థలు, వాడకంపై పరిమితిని విధించాయి, కానీ కొన్ని చోట్ల నిషేధం వున్నా, పరిమితులు వున్నా యేదేచ్ఛగా క్రయ విక్రయాలు, వాడకాలు జరుగుతున్నాయి. భూమి పుడమిలో జీవాన్ని హరించేది కలుపు కాదు ,కలుపును చంపుతున్న మానవ చర్యలే. దానికి అధినాయకుడిగా మారినది గ్లైఫోసేట్ అనే నాన్-సెలెక్టివ్ హెర్బిసైడ్. ఇది వాడిన భూమిలో జీవం మిగలదు. ఇది ఉన్న చోట మట్టి శ్వాస తీసుకోలేదు, పంటల మీద పడితే మాడి పోతాయి, అది వాడిన గడ్డిని తినే మూగ జీవాలు మృత్యువాత చెందుతాయి, రైతులు, ప్రజలు తీవ్రమైన అనారోగ్యల బారిన పడతారు

గ్లైఫోసేట్ అంటే ఏమిటి? గ్లైఫోసేట్ అనేది ఒక బ్రాడ్-స్పెక్ట్రం కలుపు నివారణ మందు. దీన్ని అమెరికాలోని ఒక ప్రముఖ కంపెనీ మొదటి సారిగా 1970లో "రౌండప్" అనే బ్రాండ్ పేరుతో మార్కెట్లోకి తెచ్చింది. ఇది మొక్కలలోని "ఈపిఎస్‌పి సింతసిసే" అనే ముఖ్యమైన ఎంజైమ్‌ను నిరోధించి మొక్కల పెరుగుదల నిలిపేస్తుంది. దీన్ని ప్రధా నంగా కలుపు మొక్కల కోసం వాడతారన్నప్పటికీ, ఇది పంట మొక్కలు, మట్టి జీవులపై కూడ తీవ్రమైన ప్రభావం చూపుతుంది.

రైతు ఖర్చు తగ్గడానికి మాయదారి - ఆరోగ్యానికి మృత్యుదారి!
రైతులు కూలీల ఖర్చు తగ్గించేందుకు గ్లైఫోసేట్‌ను విస్తృతంగా వాడుతున్నారు. కానీ దీని వలన వారు కలుపునుచంపుతున్నట్టుకనిపించినా, భవిష్యత్తులో ఆరోగ్య ఖర్చులు, భూమి నష్టాలు, దిగుబడి తగ్గుదల వంటివి మరింత నష్టం తెస్తున్నాయి.

2023లో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధ్యయన ప్రకారం, గ్లైఫోసేట్ పిచికారి చేయడమే కారణంగా నెలకు సగటున 12 మంది రైతులు తీవ్రంగా అనారోగ్యానికి గురవుతున్నారు. ఎయిమ్స్ నివేదిక ప్రకారం గ్లైఫోసేట్ వ్యాప్తి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో గర్భస్థ శిశువుల అభివృద్ధిలో లోపాలు 18% పెరిగాయి.

పర్యావరణ ప్రభావం - భూతాపానికి మూలం!
గ్లైఫోసేట్ వల్ల మట్టిలోని ఫంగై, బ్యాక్టీరియా వంటి సూక్ష్మజీవులు నశించి, హ్యూమస్ ఉత్పత్తి నిలిచిపోతుంది. ఇది కార్బన్ నిల్వల తగ్గుదలకు దారితీసి, గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారాన్ని పెంచుతుంది. దీని వలన వాతావరణ మార్పులకు ఇది పరోక్షంగా కారకమవుతుంది. యునైటెడ్ నేషన్స్ ఐపిపిసి 2022 నివేదికలో స్పష్టం: ఈ "హెర్బిసైడ్ వినియోగం గణనీయంగా పెరగడం వల్ల వాతావరణంపై దుష్ప్రభావాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి."

భారతదేశంలో గ్లైఫోసేట్ ప్రస్థానం :
భారతదేశంలో గ్లైఫోసేట్ అనధికారికంగా "తీవ్రంగా ప్రమాదకరమైన రసాయనం"గా గుర్తించబడినా, ఇప్పటికీ ఇది గ్రామీణ ప్రాంతాల్లో స్వేచ్ఛగా లభిస్తోంది. 2022 నవంబరులో కేంద్ర ప్రభుత్వం పాక్షిక నిషేధాన్ని ప్రకటించినా, అది కేవలం నామమాత్రమే. వ్యవసాయ శాఖకి చెందిన పలు రాష్ట్ర శాస్త్రవేత్తలు దీని వినియోగాన్ని దానంతటదే ప్రోత్సహిస్తూ కనిపించడం శోచనీయం.

ప్రపంచ దేశాల గ్లైఫోసేట్ నిషేధాలు - తాత్కాలిక బంధనాలు
శ్రీలంక: 2015లో గ్లైఫోసేట్ నిషేధం. సి కె డి యూ (క్రానిక్ కిడ్నీ డిసీస్ ఆఫ్ అన్నోన్ ఆరిజిన్) పెరగడంతో నిషేధం విధించారు కానీ అది ఎంతో కాలం కొనసాగలేదుజర్మనీ, ఆస్ట్రియా, ఫ్రాన్స్, ఇటలీ, నెదర్లాండ్స్ వంటి దేశాలు 2025 లోపే గ్లైఫోసేట్ నిషేధానికి కట్టుబడి ఉన్నట్లు ప్రకటించాయి. అమెరికా: 2018లో కాలిఫోర్నియాలో మొదటిసారి కంపెనీపై కేసు నెగ్గిన రైతుకు 289 మిలియన్ డాలర్లు నష్టపరిహారం విధించబడింది. ఇప్పటివరకు 100,000కి పైగా కేసులు దాఖలయ్యాయి. కెనడా: ఫుడ్ ఇన్‌స్పెక్షన్ ఏజెన్సీ గ్లైఫోసేట్ అవశేషాలు ఆహార పదార్థాల్లో మించిపోతున్నాయని హెచ్చరికలు జారీ చేసింది. కానీ ఈ నిషేధాలు అన్నీ ఎంతో కాలం కొనసాగలేదు మళ్ళీ దాని వాడకం ఆయా దేశాల్లో ఏదేచ్ఛగా పెరిగింది

తెలుగు రాష్ట్రాల్లో- నిషేధాల మాయా !
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో అప్పట్లో 60 రోజుల తాత్కాలిక నిషేధం విధించినా మార్కెట్లలో బహిరంగంగా గ్లైఫోసేట్ లభిస్తోంది. రాష్ట్రాలకు శాశ్వత నిషేధానికి అధికారం లేకపోవడమే దానికి ప్రధాన కారణం. కేరళ, సిక్కిం లాంటి రాష్ట్రాలు మాత్రం రాజకీయ సంకల్పంతో శాశ్వత నిషేధం అమలు చేయగలిగాయి....గ్లైఫోసేట్ మానవ ఆరోగ్యంపై ప్రభావాలు - డబ్ల్యూహెచ్ఓ ఐ ఏ ర్ సి , నివేదికలు డబ్ల్యూహెచ్వో కి





చెందిన ఇంటర్నేషనల్ ఏజెన్సీ పర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ 2015లో గ్లైఫోసేట్‌ను "ప్రాబబుల్ హ్యూమన్ కార్సినోజెన్ (గ్రూప్ 2ఏ)"గా ప్రకటించింది. ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది.,క్యాన్సర్,గర్భస్థ శిశువుల లపాలు,నాడీ వ్యవస్థ లోపాలు. శ్వాస సమస్యలు. చర్మ సమస్యలు, అలర్జీలు. మూత్రపిండాలు, కాలేయ సమస్యలు ఇది కేవలం ఆరోగ్య సమస్య కాదు - ఇది సామాజిక న్యాయ పోరాటం!విషపదార్థాన్ని తక్కువ ఖర్చు, తక్కువ శ్రమ అంటూ విక్రయించడం రైతుల ఆర్థిక, శారీరక జీవితాలను చీకట్లో నెట్టివేస్తోంది. ప్రభుత్వం, వ్యవసాయ శాఖ, పరిశోధన సంస్థలు రైతుల అభివృద్ధికి మార్గం చూపించాల్సిన బాధ్యతను వదిలి కార్పొరేట్ కంపెనీల వ్యాపార స్వార్థలకు ఒత్తిడిలో వదిలేస్తున్నారు. పరిష్కార మార్గాలు.... గ్లైఫోసేట్‌పై శాశ్వత నిషేధం విధించాలి. జీవ, సేంద్రియ కలుపు నివారణ పద్ధతుల అభివృద్ధికి నిధులు ఇవ్వాలి. రైతులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలి. సేంద్రియ విత్తనాలు, జీవ ఉత్పత్తుల అందుబాటు పెంచాలి. విపత్తులను నివారించే చట్టపరమైన చర్యలు తీసుకోవాలిగ్లైఫోసేట్‌పై అవగాహన ప్రచారాలు గ్రామస్థాయిలో నిర్వహించాలి భూమిని బతికించాలి అంటే గ్లైఫోసేట్‌ను చరిత్రగతం చేయాల్సిందే! రైతు శ్వాస బతికుండాలంటే, మట్టిలో జీవం కొనసాగాలంటే, భవిష్యత్ పంటల భద్రత కోసం గ్లైఫోసేట్‌కు శాశ్వతంగా చరమగీతం చెప్పాల. ఒక రైతు కాదు ,ఒక మట్టి కాదు ఒక తరం కాదు, దేశ భవిష్యత్తే ప్రమాదంలో ఉంది. దీన్ని మౌనంగా చూస్తే మనం కూడా జీవిత వ్యతిరేక శక్తుల సహకారులమే అవుతాం. ఇప్పటికైనా రాష్ట్రాల ప్రభుత్వాలు, కేంద్ర పాలకులు, శాస్త్రవేత్తలు కలసి జీవ రక్షణ యజ్ఞం ప్రారంభించాలి. " జీవాన్ని కాపాడండి - జీవ విధ్వంసక రసాయనాలను నిషేధించండి!"



**జి. అజయ్ కుమార్**
**వ్యవసాయ నిపుణులు..**

# నాయకత్వ గుణాల వికాసానికి ఏబివిపి శిక్షణా శిబిరాలు మార్గదర్శకాలు

### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**అనంతపురం జూన్ 10 మనం న్యూస్ ప్రతినిధి :** నాయకత్వగుణాలవికాసానికి ఏ.బి.వి.పి. శిక్షణా శిభిరాలు మార్గదర్శకాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో జరిగిన ప్రాంతీయ అభ్యాస వర్గంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. దేశ సేవలో ప్రాణాలు అర్పించిన ఏబీవీపీ సిద్ధాంత రూపకర్త ప్రొఫెసర్ యశ్వంత్‌రావు కేల్కర్, స్వాతంత్ర్య సమరయోధురాలు రాణి అబ్బక్క దేవి, గిరిజన వీరుడు బిర్సా ముండా, వీర జవాన్ మురళీ నాయక్, అలాగే ఏబీవీపీ కు చెందిన అమరవీరులకు ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో యువతపాత్ర ఎంతో కీలకమన్నారు. క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తులుగా యువతను తీర్చిదిద్దడంలోఏబీవీపీచేస్తున్న కృషి ఆదర్శప్రాయమైనదన్నారు. నైతిక విలువలతో కూడిన నాయకత్వాన్ని అభివృద్ధి చేయడంలో ఏబీవీపీ ముఖ్యపాత్ర పోషిస్తోందన్నారు.. విద్యార్థి దశలో తాను ఏబీవీపీ కార్యకర్తగా గడిపిన కాలం, నేడు తాను ఉన్న స్థాయికి ఒక బలమైన పునాది వేసిందన్నారు.. దేశ సమగ్రాభివృద్ధికి యువత తమ శక్తి సామర్థ్యాలనుఅంకితంగావినియో గించాలన్నారు.. చిత్తశుద్ధితో,సగర్వంగాపనిచేయాలన్నారు. దేశభక్తి, సేవా మనోభావం కలిగిన ప్రతి యువకుడికి ఏబీవీపీ ఒక మార్గదర్శి శక్తిగానిలుస్తోందన్నారు. కార్యక్రమంలోరాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థినాయకులు, ఏబీవీపీ జాతీయ, రాష్ట్రనాయకత్వం,స్థానికబీజేపీనాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఓ ఆత్మీయత, ఉత్సాహంతో కూడిన వేదికగా మారింది. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ సంఘటనా మంత్రి ఆసీస్ చౌహన్, అఖిల భారతీయ సహా సంఘటన మంత్రి బాలకృష్ణ, దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన మంత్రి చిరిగే శివకుమార్, ఆంధ్రప్రదేశ్ ప్రాంత సంఘటన మంత్రి నలిశెట్టి సుమన్, రాష్ట్ర కార్యదర్శి వెంకట గోపి, రాష్ట్ర అధ్యక్షులు నూజిల్ల శ్రీనివాసులుపాల్గొన్నారు.



## ఘనంగా ముత్యాలమ్మ దేవర



**గుంతకల్లు జూన్ 10 మనంన్యూస్ :** మండల పరిధిలోని జీ.కోటల గ్రామంలో వెలిసిన ముత్యాలమ్మ తల్లి దేవర మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున నుంచి అమ్మవారుని ప్రత్యేకంగా ప్రధాన పూజారి ముత్యాల గంగరాజు అలంకరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దేవర మహోత్సవానికి రెండు తెలుగు రాష్ట్రాల భక్తులు పోటెత్తారు. ఉదయంఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగరాజ ఇంటి నుండి మొదలైఅడుగడుగునా జలాభిషేకం చేస్తూ నీరాజనంతోసాయంత్రంఅమ్మవారిఆల యానికి చేరుకున్నారు. వచ్చినభక్తులకు అన్న దాన కార్యక్రమంఏర్పాటుచేశారు. దేవర మహోత్సవానికిఎలాంటిసంఘ టనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.





## కెనరా బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్‌కు ఘన వీడ్కోలు



**బొమ్మనహల్ జూన్ 10 మనంన్యూస్** : మండల పరిధిలోని దర్గా హొనూరు గ్రామంలోని స్థానిక కెనరా బ్యాంక్ నందు ఫీల్డ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న హరినాథ్ ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో మండలంలోని దర్గా హొనూర్ కెనరా బ్యాంక్ దత్తత గ్రామాల నుండి ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున హాజరై పూలమాల, దుశాలవతో సత్కరించి ఘన వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ లక్ష్మీనారాయణ, అక్కడి అధికారులు శ్రీనివాసులు, సుధీర్, క్లర్కు కృష్ణయ్య, రాజశేఖర్, పద్మ వెలుగు సిబ్బంది సోమశేఖర్ లాలిప్ప రాజశేఖర్ ఎర్ర స్వామి కొల్లప్ప వన్నూరు స్వామి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు ఆరోగ్య సూత్రాలు పాటించాలి



**రాప్తాడు, జూన్ 10, మనం న్యూస్:** గర్భిణీలు ఆరోగ్య సూత్రాలు పాటించి ఆరోగ్యంగా ఉండాలని వైద్యాధికారి శివకృష్ణ పిలుపు నిచ్చారు. మంగళవారం రాప్తాడు ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో గర్భిణీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించామన్నారు. సుమారు 75 మంది గర్భవతులకు బి.పి, షుగర్, హెచ్.బి , యూరిన్ పరీక్షలు నిర్వహించారు. గర్భవతులు క్రమం తప్పకుండా నెలసరి పరీక్షలు, పౌష్టిక ఆహారం, ఐరన్ మాత్రలుతీసుకోవాలన్నారు. గర్భిణీలకు అనంత నివాసి పులిపాటి శ్రీకాంత్, యోగేంద్రపౌష్టికఆహారభోజనము, అన్నదానం చేశారు. సిహెచ్ఓ శివప్రసాద్, సూపర్వైజర్లు నరసింహ, అరుణరుణ, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్ బాబు,ఫార్మసీ ఆఫీసర్ మూర్తి , ఎం ఎల్ హెచ్ పి లు ఆశా సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయం కాలనీలో ఘనంగా బాలయ్య జన్మదిన వేడుకలు



**గోరంట్ల జూన్ 10 మనంన్యూస్ :** రాష్ట్ర బీసీ సంక్షేమం చేనేతజౌళి శాఖ మంత్రి ఆదేశాల మేరకు మండలం కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో గోరంట్ల పట్టణంలో శివాలయం కాలనీలోని నందమూరి బాలకృష్ణ అభిమానులు నటసింహం,పద్మభూషణ్ హిందుపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సినీ, రాజకీయ, సేవా రంగంలో లెజెండ్ బాలకృష్ణ అని, తమ ఆరాధ్య దైవమైన నందమూరి బాలయ్య పుట్టినరోజు వేడుకను నిర్వహించు కోవడం ఆనందంగా ఉందని నటన రంగంలో, రాజకీయ రంగంలో, సేవా రంగంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని, ఆయన అభిమానులుగా మేము గర్వపడుతున్నామని ఈరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నామని,బసవతారకం ట్రస్ట్ ద్వారా ఎందరికో వైద్య సేవలు అందిస్తున్నారన్నారని, ఇలాంటి నాయకుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని వారు తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణ అభిమానులు అన్నధాన కార్యక్రమం ఏర్పాటు చేశారు..ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, ఉత్తమ్ రెడ్డి, నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, గిరిధర్ గౌడ్, అజ్మతుల్లా,వేణు రాయల్, నాగరాజు, ఎస్ వి నారాయణ, మహేంద్ర కురుబ, మామిడికాయాల హరిప్రసాద్,శ్రీనివాసులు,సుబహాన్,శ్రీకాంత్, రోహిత్,తలారి రఘు, రాఘవేంద్ర వాల్మీకి,త్యాగ రాజు, భార్గవ్,మరియు నందమూరి అభిమానులు, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కిషోరి వికాసం... బాలిక బంగారు భవిష్యత్తుకు పునాది



**బొమ్మనహల్ జూన్ 10 మనంన్యూస్ :** కిశోరి వికాసం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని కనేకల్ ప్రాజెక్ట్ సిడిపిఓ నాగమణి అన్నారు. మంగళవారం మండలంలోని గోవిందవాడ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ నాగమణి, సూపర్వైజర్ శాంత కుమారి ఆధ్వర్యంలో బాల్య వివాహాలను అరికట్టాలి, లేనిపక్షంలో బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రభావాలు వాటి నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో రోజు రోజుకీ మోసాలు పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యంగా ఆడపిల్లలు బలవుతు న్నారు. ముఖ్యంగా బాలికలే లక్ష్యంగా ప్రేమ పేరుతో పలువురు మోసం చేస్తున్నారని అన్నారు. మరికొంతమంది రాజీ పేరుతో బాల్యవివాహాలు చేసుకుంటున్నారు. ఇటీవల ఇలాంటి ఘటనలు అధికంగా వెలుగులోకి వస్తున్నాయి. బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం" కిశోరి వికాసం " పేరుతోప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించింది. విద్య, నైపుణ్యం ఎదుగుదల పోటీ తత్వం వ్యక్తిగత అంశాలపై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పల్లవి, ఎమ్ ఎల్ హెచ్ పి. హరినాథ్ రెడ్డి, అంగన్వాడీ కార్యకర్త జడెమ్మ,సులోచన, త్రివేణి కవిత మంగమ్మ, ఆశా కార్యకర్తలు లక్ష్మీదేవి, వరలక్ష్మి, కిశోరి బాలికలు తల్లిలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎంత కాలానికి వీరికి వేతనాలు చెల్లిస్తారు

– సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్



**అనంతపురం క్రైమ్ జూన్ 10 మనం న్యూస్ :** రోజు సమ్మె సందర్భంగా శ్రీరామ్ రెడ్డి తాగునీటి పథకం కార్మికులు తమ కుటుంబ సమేతంగా ఎర్రని ఎండలో 8 నెలల బకాయి జీతాలు, 30 నెలల బకాయి పిఎఫ్ ల కోసం అనంతపురం జిల్లా కలెక్టర్ ఆఫీసు వద్దకు ర్యాలీగా వెళ్లి ఆ కలెక్టర్ ఆఫీస్ ముందు బైఠాయించి ముందు నిరసన కార్యక్రమాన్ని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ తాగునీటి పథకం నందు సుమారు 600 మంది కార్మికులు సుమారు 1000 గ్రామాలకు తాగునీరు అందిస్తున్నారని. అలాంటి కార్మికులకు ప్రభుత్వం జీతాలు పిఎఫ్ చెల్లించడంలో మొండివైఖరి వహిస్తుందని, కార్మికులు కుటుంబాలు గడవక రోడ్డున పడాల్సి వచ్చిందని కార్మికులకు అన్యాయం జరిగితే ఎర్రజెండా సహించదని తక్షణమే కార్మికులకు బకాయి వేతనాలు పీఎఫ్ లు చెల్లించాలని అధికారులపై తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి రాము మాట్లాడుతూ కార్మికులు తమ బకాయి జీతాలు, పిఎఫ్ కోసం ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు, జిల్లా ప్రజా ప్రతినిధులకు మరియు అనంతపురం జిల్లా కలెక్టర్ కి ఎన్నో సార్లు తమ సమస్యలను పట్ల తమ దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోవడంతో ఏప్రిల్ 5వ తేదీ నుండి సమ్మె బాట పట్టాల్సి వచ్చిందని, తాగునీటి పథకం నందు పనిచేస్తున్న 600 కుటుంబాలు ఈరోజు ఆర్థికంగా రోడ్డున పడాల్సి వచ్చింది అని, ప్రస్తుతం కుటుంబాలు గడవడం చాలా దయనీయంగా ఉందని, ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే నిధులను విడుదల చేసి ప్రజలకు తాగునీరు అందే విధంగా చూడాలని, కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని తెలియజేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎర్ర స్వామి మాట్లాడుతూ తమకు రావలసిన ఎనిమిది నెలల జీతాలు 30 నేల పిఎఫ్ చెల్లించే వరకు సమ్మెను కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటి అధ్యక్షరాలు నాగమణి, సీఐటీయూ రామాంజనేయులు, యూనియన్ ట్రెజరర్ వన్నూరు స్వామి, మాజీ యూనియన్ అధ్యక్షుడు నాగరాజు, మాజీ సెక్రటరీ రామాంజనేయులు, ఆర్గనైజర్ అశోక్, ప్రకాష్, శివ కుమార్ రమేష్ నరేష్ యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా బాలయ్య జన్మదిన వేడుకలు



**హిందూపురం టౌన్ జూన్ 10 మనం న్యూస్ :** ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు హిందూపురంలో పండుగల జరుపుకొన్నారు. సుగురు ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సినీ, రాజకీయ, సేవా రంగంలో లెజెండ్ బాలకృష్ణ అని అన్నారు. తమ ఆరాధ్య దైవమైన నందమూరి బాలయ్య పుట్టినరోజు వేడుకను నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. నటన రంగంలో, రాజకీయ రంగంలో, సేవా రంగంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని, ఆయన అభిమానులుగా మేము గర్వపడుతున్నామని అన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నామని అన్నారు. సామాజిక సేవలు చేస్తూ సామాన్య ప్రజలకు పాల్గొనడంతో సేవ చేస్తున్నా అన్నారు. బసవతారకం ట్రస్ట్ ద్వారా ఎందరికో వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ ఆధ్వర్యంలో డాక్టర్ హరికృష్ణ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి శ్రీకంఠపురం గ్రామ ప్రజలకు ఉచిత వైద్యం ఉచిత మందులు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ ఆధ్వర్యంలో మేళాపురం తెలుగు తల్లి సర్కిల్ రహదారికి రెండువైపులా 1500 మొక్కలు నాటారు. ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో తెలుగు యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 9వ వార్డులో కౌన్సిలర్ దుర్గా మంజుల నవీన్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి పారిశుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో మహిళకు చీరలు పంపిణీ చేశారు. 25వ వార్డు కౌన్సిలర్ రాఘవేంద్ర జనసేన నాయకులు ఆధ్వర్యంలో ప్రేమ సదన్‌లో పిల్లలకు నోటు పుస్తకాలు అందించి వారితో కేక్ కట్ చేయించారు.

